WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం



Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
బుధవారం, 26 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 56
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఆప్ మద్యం విధానంతో 2వేల కోట్లు నష్టం

ఢిల్లీ అసెంబ్లీలో కాగ్ నివేదిక ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
అసెంబ్లీ సమావేశాల్లో గందరగోళం.. ఆప్ సభ్యుల సస్పెన్షన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీలో గత ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంపై కాగ్ రూపొందించిన నివేదిక అంశం ఎన్నికల ముందు పెనుదుమారం రేపింది. ఈ నివేదికను తాజాగా భాజపా

మిగతా 2 లో..



## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా?

సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన

మిగతా 2 లో..

# పెట్టుబడులు ఆహ్వానిస్తాం

## ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్

### ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

### లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి

### బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు,

మిగతా 2 లో..

"ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తాం. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లు అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేస్తాం. ఏపీలోని పోర్టుకు కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా కల్పిస్తాం."

- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ప్రధానితో భేటీ అయ్యే అవకాశం

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అపాయింట్ మెంట్ ఆయనకు ఖరారు అయినట్లుగా తెలుస్తోంది. మంగళవారమే ఢిల్లీకి చేరుకుని బుధవారం ఆయన ప్రధానితో భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానితో చర్చించే అవకాశాలు ఉన్నాయి. దేశంలోనే చట్టబద్ధమైన కులగణన చేశామని ఆమోదించి.. రాజ్యాంగంలోని

మిగతా 2 లో..

# ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

## మార్చి 1నుంచే కొత్త రేషన్‌కార్డులు

### లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు



హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్– 285, వికారాబాద్ జిల్లా– 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా– 15 వేలు, నారాయణపేట జిల్లా– 12 వేలు, వనపర్తి జిల్లా– 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా– 13 వేలు, గద్వాల్ జిల్లా– 13 వేలు,

మిగతా 2 లో..

### బీఆర్ఎస్ లేకుండా చేయాలని

## బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు


ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే

- హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్
- కాంగ్రెస్ అంటేనే కరువు : మాజీ మంత్రి కేటీఆర్
- రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి ప్రకటించాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా

మిగతా 2 లో..





## హైపర్ లూప్ ట్రాక్ సిద్ధం

- 30 నిమిషాల్లోనే 350 కిలోమీటర్ల ప్రయాణం
- ఢిల్లీ టూ జైపూర్ మధ్య నిర్మాణం
- అరగంటలోనే ప్రయాణించేలా రూపకల్పన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(సాక్ష్యం): ఢిల్లీ టూ జైపూర్ మధ్య దూరం 296 కిలోమీటర్లు. హైపర్ లూప్ విధానంలో కేవలం అరగంటలోనే ఈ ప్రయాణం ముగించవచ్చు. దీనితో 350 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 30 నిమిషాల్లోనే ప్రయాణించవచ్చుట. ఇది అక్షరసత్యం. ఎందుకంటే రైల్వేశాఖ సహకారంతో %××% మద్రాస్ కొత్త ప్రయోగం చేస్తోంది. 422 మీటర్ల హైపర్‌లూప్ ట్రాక్‌ను రెడీ చేసింది. హైపర్‌లూప్ అంటే సుదూర మార్గాల్లో వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసిన హైస్పీడ్ ట్రాక్ అని అర్థం. ఇందుకోసం ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు. ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తారు. గంటకు


మిగతా 2 లో..

# సర్వాంగ సుందరంగా వేములవాడ

- శివరాత్రి జాతరకు ప్రత్యేకంగా ముస్తాబు
- ఉమ్మడి జిల్లాలో ముస్తాబైన శైవక్షేత్రాలు
- ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక ఏర్పాట్లు
- శివరాత్రి వేడుకలకు సిద్ధంగా వేయిస్తంభాల గుడి
- కాకతీయ కళాసంస్కృతికి నిలయం త్రికూటాలయం
- కొమురవెల్లిలో శివరాత్రి వేడుకలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న పెద్దపట్నం
- శివరాత్రి ఉత్సావాలకు ఏడుపాయల సిద్ధం

వేములవాడ,ఫిబ్రవరి25(సాక్ష్యం): ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి సందర్భంగా 3 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. స్థానిక ఎ÷–మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతో

మిగతా 3 లో..



## తెలంగాణ ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం నిర్వహించనున్న 'టీజీఎప్‌సెట్ 2025' నోటిఫికేషన్‌ను జేఎన్‌టీయూ–హైదరాబాద్

మిగతా 2 లో..

## పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి


తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం
2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరిగా బోధించాలని డిసైడ్ చేసింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా అమలు చేసేందుకు విద్యాశాఖకు అనుమతి ఇచ్చింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. 9వ తరగతి వారికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## పసి పిల్లల్ని అమ్ముతున్న ముఠా అరెస్టు

- గుజరాత్ నుంచి తీసుకొచ్చి హైదరాబాద్‌లో అమ్మకం
- హైదరాబాద్ పోలీసుల స్టింగ్ ఆపరేషన్
- 11 మందిని అరెస్టు చేసిన రాచకొండ పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): చిన్న పిల్లలతో వ్యాపారం చేసే ముఠాలు ఈ మధ్య కాలంలో రెచ్చిపోతున్నాయి. సంతానం లేని దంపతుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని చేయకూడని నీచమైన పనులు చేస్తున్నారు కొందరు కేటుగాళ్లు. ఇలాంటి వారంతా ముఠాలుగా ఏర్పడి పెద్ద పెద్ద నెట్‌వర్క్‌లను ఫామ్ చేసి అప్పుడే పుట్టిన పసికందులను కిడ్నాప్ చేస్తూ దందాలు సాగిస్తున్నాయి. చైతన్యపురి పోలీసుల, మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులతో కలిసి ఓ స్టింగ్ ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్‌లో సంచలనం సృష్టించిన ఓ చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టు అయింది. అంతర్‌రాష్ట్ర గ్యాంగ్‌కు చెందిన 11 మందిని రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. అప్పుడే పుట్టిన శిశువులను తీసుకొచ్చి అవసరమైన తల్లిదండ్రులకు అమ్మకాలు చేస్తున్నారు. అప్పుడే పుట్టిన నలుగురు పిల్లల అమ్మకాలు చేయనీయకుండా అడ్డుకున్నారు. వీళ్లంతా కలిసి ఓ నెట్‌వర్క్‌గా ఏర్పడి వివిధ రాష్ట్రాల్లో టీంలను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా గుజరాత్ నుంచి పిల్లలను తీసుకొచ్చి అమ్మకాలు సాగించారు. విషయం ముందే తెలుసుకున్న పోలీసులు స్టింగ్ ఆపరేషన్ చేపట్టారు. అంతే ముఠా గుట్టు వీడింది ఈ ముఠాకు చెందిన వారు గుజరాత్‌లో పిల్లల్ని పోషించలేని తల్లిదండ్రులను పట్టుకుంటారు. వారికి



డబ్బులను ఎర చూపించి అప్పుడే పుట్టిన పిల్లల్ని కొనుక్కొని తీసుకొస్తారు. హైదరాబాద్‌లో ఉన్న ముఠా సభ్యులు ముందుగానే ఇక్కడ కొనే వ్యక్తులను గుర్తించి వారితో మాట్లాడి పెడతారు. అలా తీసుకొచ్చిన బిడ్డల్ని వాళ్లకు ఇచ్చి డబ్బులు తీసుకుంటారు. గుజరాత్ నుంచి తీసుకొచ్చే ఆడ శిశువును రెండున్నర లక్షలకు, మగ శిశువు అయితే నాలుగున్నర లక్షల రూపాయలకు అమ్ముతున్నారు. ముందుగా కొంత డబ్బులు ఇచ్చిన తర్వాతే వీళ్లకు బిడ్డల్ని తీసుకొచ్చి ఇస్తారు. గుజరాత్ నుంచి హైదరాబాద్ వరకు ఇదో పెద్ద నెట్‌వర్క్ అనిపోలీసులు చెబుతున్నారు. ఇంకా ఇందులో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు అంటున్నారు. ప్రస్తుతం చిక్కిన వారిని విచారించి మరిన్ని వివరాలు రాబడతామన్నారు.

# సంపాదకీయం

## చారిత్రక ఘట్టంగా మహాకుంభమేళా

భారతదేశంలో మహోజ్వల ఘట్టం ముగింపు దశకు చేరుకుంది. 144 ఏళ్లకోమారు వచ్చే మహాకుంభమేళా మహాశివరాత్రి పర్వదినంతో ముగియనుంది. ఇప్పటికే 65కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నట్లు యూపి ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. శివరాత్రి బుధవారం మరింతమంది చేరితే అసలు లెక్కలు తేలుతాయి. అయితే పవిత్ర స్నానాలు ఆచరించిన వారి సంఖ్యను చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ జనాభా భారత జనాభాకు సగంగా ఉండడం విశేషం. దేశవిదేశాల నుంచి కూడా కోట్లాది సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, సిఎ యోగి ఆదిత్యనాథ్, ఎపి మంత్రులు పవన్ కళ్యాణ్, లోకేవ్ దంపతులు ఇలా ఒక్కరేమిటి ఎందరో విఐపిలు పుణ్యస్నానాలు ఆచరించారు. స్వల్ప ఘటనలు మినహా ఓ రకంగా కుంభమేళా అద్భుతంగా సాగిందనే చెప్పాలి. మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాట ఒక్కటే కొంత ఆందోళనకు గురిచేసింది. రెండుమూడు చిన్నచిన్న ఘటనలు..అంటే స్వల్ప అగ్నిప్రమాదాల్లాంటివి జరిగాయి. ఇవి మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. ఇందుకు యూపి ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. దాదాపు రెండేళ్ల ముందునుంచే ఈ మహాఘట్టం కోసం ఏర్పాట్లు మొదలయ్యాయంటే .. ఎంతగా జాగ్రత్తలు తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ఇక చివరిదశకు చేరింది. ఇవరాత్రి పర్వదిన స్నానాలతో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. చివరి అమృత్ స్నానం కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టం చేశారు. భక్తుల స్నానాలకు ఇబ్బందులు లేకుండా తొక్కిసలాటకు అవకాశం లేకుండా గట్టి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్' గా అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మొత్తం ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసులకు చెందిన వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రకటించారు. యాత్రికులంతా ఈ మార్గదర్శకాలను పాటించాలని, అధికారులకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.చివరి రోజు అమృత స్నానాల కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లక్నో, ప్రతాప్‌గఢ్ వైపు నుంచి వచ్చే యాత్రికుల కోసం ఫాఫామౌ ఘాట్‌ను నియమించారు. రేవాన్, బండా, చిత్రకూట్, మిర్జాపూర్ వైపు నుంచి వచ్చే వారికోసం ఆరైల్ ఘాట్‌ను రిజర్వ్ చేశారు. కౌశాంబి నుంచి వచ్చే భక్తుల కోసం సంగం ఘాట్‌ను కేటాయించారు. మరోవైపు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసులు భారీగా మోహరించారు. వాహనాలు సాఫీగా ముందుకు సాగేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే.. 40 పోలీసు బృందాలు మోటార్‌బైక్‌లపై ఆయా మార్గాల్లో మోహరించారు. ప్రయాగ్‌రాజ్‌ను కలిపే ఏడు ప్రధాన రహదారుల్లో అదనపు డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారులు విధుల్లో ఉండనున్నారు.

కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం (÷ుసతిలనితి ÷ూజీనిణజీప)లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 64 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రకటించింది. ఇక చివరి రోజు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా పారిశుద్ధ్య కార్మికులు కుంభమేళా ప్రాంతంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 15,000 మంది పారిశుధ్య కార్మికులు ఇక్కడ నాలుగు జోన్లలో క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. ఈ రికార్డుకు సంబంధించిన వివరాలను మూడు రోజుల్లో వెల్లడించనున్నట్లు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు తెలిపారు. 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళా లో 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేయబోతున్నారు. పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియ నుంది. దాదాపు 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివచ్చారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 63 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమ స్నానం ఆచరించారు. శివరిత్రి చివరిరోజుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. మొత్తంగా మహాకుంభ మేళాతో ప్రపంచం దృష్టిని భారత్ ఆకర్శించిందనడంలో సందేహం లేదు.

## ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..



తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టాలని ఆయన ప్రధానమంత్రిని కోరే అవకాశాలు ఉన్నాయి. అలాగే కొంత మంది కేంద్ర మంత్రుల్ని కూడా కలిసి రాష్ట్రానికి రావాల్సిన పనులపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. ముందుగా ఆయన కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలను కూడా కలిసే అవకాశం ఉంది. పార్టీ అంతర్గత విషయాలపై చర్చించే అవకాశం ఉంది. గత డిల్లీ పర్యటనలో రేవంత్ రెడ్డి ... పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీని కలిశారు. ఆ సమయంలో కులగణనపై ప్రత్యేకమైన సూచనలు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి ఇచ్చారని చెబుతున్నారు. అందుకే మళ్లీ రీ సర్వే నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. గతంలో కులగణనలో పాలు పంచుకోని వారి కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నారు. అలాగే ఐదు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎమ్మెల్యే కోటా ఎన్నికలు కావడంతో.. నాలుగు సీట్ల వరకూ కాంగ్రెస్ కు లభిస్తాయి. అయితే ఆశావహులు చాలా ఎక్కువ మంది ఉన్నారు. కుల సమీకరణాలు.. ఇతర సమీకరణాలు చూసుకుని ఓ జాబితాను హైకమాండ్ కు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి ఓ మైనార్టీకి.. అలాగే ఎస్సీ వర్గం నుంచి అద్దంకి దయాకర్ కు అవకాశాలు ఇప్పించాలని రేవంత్ రెడ్డి ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. బీసీలకు రిజర్వేషన్ల అంశంపై స్పష్టత వస్తే.. స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు కల్పించడం దాదాపుగా అసాధ్యమని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన.. మోదీ అపాయింట్ మెంట్ ఖరారు కావడం .. ఆసక్తి రేపుతోంది. సాధారణంగా బీజేపీ ముఖ్యమంత్రులకు కూడా ప్రధాని మోదీ అపాయింట్ మెంట్ అరుదుగా లభిస్తుంది. మరో వైపు రాజకీయలబ్ది కోసం రిజర్వేషన్ల అంశం ఉపయోగించుకుంటున్నారని ప్రచారం జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడటానికే మోదీ అపాయింట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.

# పెట్టుబడులు ఆహ్వానిస్తాం

మొదటిపేజీ తరువాయి..

శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక




ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం.

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷-టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## హైపర్ లూప్ ట్రాక్ సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

వెయ్యి కిలోమీటర్ల వేగంతో ఈ హైపర్‌లూప్‌లో రైళ్లు ప్రయాణిస్తాయి. ఈ ప్రయోగాల కోసం ఇప్పటికే %××% మద్రాస్‌కు రైల్వేశాఖ 17.5 కోట్ల రూపాయలను రెండువిడతలుగా ఇచ్చింది. మూడో విడతలో మరో 8 కోట్ల రూపాయలను ఇవ్వబోతున్నట్లు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.'ఐదవ రవాణా విధానం'గా పిలువబడే హైపర్‌లూప్ అనేది సుదూర ప్రయాణానికి ఉపయోగించే హై-స్పీడ్ రవాణా వ్యవస్థ. ఇక చైనాలో కూడా హైపర్‌లూర్ ప్రాజెక్టు జోరుగా సాగుతోంది. ఈ విషయంలో మనకన్నా డ్రాగన్ కంట్రీ అడ్వాన్స్‌గా ఉంది. ఇప్పటికే చైనాలో హైపర్‌లూప్ ట్యూబ్ సిద్ధమైంది. భవిష్యత్ అంతా ఇదే అంటున్నారు. వాస్తవానికి హైపర్‌లూప్ ప్రాజెక్టును ఎలాన్ మస్క్ చేపట్టాలని భావించినట్లు చెబుతున్నారు. మొత్తమ్మీద మస్క్ రాకెట్లపై దృష్టిపెడితే, భారత్-చైనా భూమ్మీద ఈ హైపర్‌లూప్ ప్రాజెక్టును చేపడుతున్నాయి.



## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..



మొదటిపేజీ తరువాయి..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు



మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు. గడచిన 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి ప్రకటించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు.ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకున్నారని, రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, గాల్లో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు 35 సార్లు దిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి చేసిందేమిటి.. తాజాగా 36వ సారి వెళ్లి చేసేదేమిటని ప్రశ్నించారు. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీని వదిలిపెట్టి ప్రతిపక్ష పార్టీలో.. హస్తం నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని కేటీఆర్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేరని ఆక్షేపించారు. భారాసకు ఓటు ఎందుకు వేయలేదా అని ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారన్న కేటీఆర్... రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతే కేసీఆర్ విలువ తెలుస్తోందని అన్నారు. ప్రజలు పునరాలోచనలో పడ్డారని, మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం ఖాయమని అన్నారు.

## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా?

మొదటిపేజీ తరువాయి..

హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.

## ఆప్ మద్యం విధానంతో 2వేల కోట్లు నష్టం

మొదటిపేజీ తరువాయి..

సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టి అందులోని అంశాలను బయటపెట్టింది. 2021-22లో తీసుకొచ్చిన మద్యం విధానం కారణంగా దిల్లీ ప్రభుత్వానికి రూ.2000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ తేల్చింది.నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించడం, ఉల్లంఘనలకు జరిమానా వేయకపోవడం, విధానాల రూపకల్పనలో పారదర్శకత లేకపోవడం వంటివి చోటుచేసుకున్నాయని కాగ్ దర్యాప్తులో తేలింది. కొత్త మద్యం విధానం కారణంగా అప్పటి ప్రభుత్వం రూ.941.53 కోట్ల ఆదాయం కోల్పోయిందని నివేదికలో పేర్కొంది. ఇక, లైసెన్సు ఫీజుల కింద మరో రూ.890.15 కోట్లు నష్టపోయినట్లు తెలిపింది. లైసెన్సుదారులకు మినహాయింపుల రూపంలో మరో రూ.144 కోట్లు కోల్పోయినట్లు వెల్లడించింది. ఈ నూతన మద్యం విధానాన్ని అప్పటి కేజీవ్రాల్ సర్కారు తీసుకొచ్చింది. దీనిపై విమర్శలు రావడంతో కొన్ని నెలలకే దాన్ని వెనక్కి తీసుకుంది. అనంతరం ఈ వ్యవహారంపై ఈడీ, సీబీఐ కేసులు నమోదయ్యాయి. మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, మరో సీనియర్ నేత మనీశ్ సిసోదియా జైలుకెళ్లి బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. మరోవైపు, మంగళవారం సభా కార్యకలాపాల నుంచి ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేడ్కర్, భగత్‌సింగ్‌ల ఫొటోలు తొలగించారంటూ ప్రతిపక్ష ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఉదయం సభ ప్రారంభం కాగానే లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతుండగా.. ఆప్ నేతలు నిరసనలు చేపట్టారు. దీంతో స్పీకర్ విజేందర్ గుప్తా వారిని సభ నుంచి సస్పెండ్ చేశారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేత ఆతిశీ సహా 12 మంది విపక్ష ఎమ్మెల్యేలను ఒకరోజంతా అసెంబ్లీకి రాకుండా సస్పెండ్ చేస్తున్నట్లు సభాపతి వెల్లడించారు. మద్యం కుంభకోణం పై కాగ్ ఇచ్చిన నివేదికపై ప్రజల దృష్టిని మరల్చేందుకు ఆ పార్టీ నిరసనలకు పాల్పడుతోందని అధికార పార్టీ ఆరోపించింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో మహాత్మాగాంధీ, అంబేడ్కర్, భగత్‌సింగ్, రాష్ట్రపతి, ప్రధానమంత్రుల చిత్రపటాలు ఉన్నాయని పేర్కొంటూ ఇప్పటికే ఓ ఫొటోను విడుదల చేసింది. దేశరాజధాని దిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక సోమవారం తొలిసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. కాగా ప్రతిపక్ష ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు మొదటి రోజే సభలో భారీ ఎత్తున నిరసనలు చేపట్టారు. సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేడ్కర్, భగత్ సింగ్‌ల ఫొటోలు తొలగించారని ప్రతిపక్ష నేత ఆతిశీ సభలో ఆరోపించారు. భాజపా దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అవినీతిని బహిర్గతం చేయడమే లక్ష్యంగా సభలో ప్రవేశపెట్టనున్న కాగ్ నివేదిక నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని భాజపా ఆరోపించింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో మహాత్మా గాంధీ, అంబేడ్కర్, భగత్‌సింగ్, రాష్ట్రపతి, ప్రధానమంత్రుల చిత్రపటాలు ఉన్నాయని పేర్కొంటూ అందుకు సంబంధించిన ఫొటోను విడుదల చేసింది. భాజపా ప్రభుత్వం తమ మొదటి క్యాబినెట్ సమావేశంలోపు ప్రతి మహిళ ఖాతాలో రూ.2,500 వేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఆప్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. మార్చి 8 నాటికి దిల్లీలోని ప్రతి మహిళ ఖాతాలో మహిళా సమ్మాన్ యోజన మొదటి విడత డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

ఫిబ్రవరి 20న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకావాల్సి ఉండగా.. టెక్నికల్ సమస్యల కారణంగా వాయిదా పడింది. ఈ విషయాన్ని జేఎన్‌టీయూహెచ్ వెబ్‌సైట్ ద్వారా ప్రకటించింది. సంబంధించిన పూర్తిస్థాయి నోటిఫికేషన్, బుక్‌లెట్ మార్చి 1 నుంచి అందుబాటులో ఉండనుంది. అదేరోజు నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకానుంది. విద్యార్థులు ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఎప్‌సెట్‌కు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. దరఖాస్తు వివరాల్లో ఏమైనా తప్పులుంటే ఏప్రిల్ 6 నుంచి 8 వరకు ఎడిట్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తమ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

## చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి డీల్

**బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం**

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): చికెన్ గున్యా వ్యాధి నివారణ కోసం బయోలాజికల్–ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నది. పేద, మధ్య తరగతి ఆదాయం ఉన్న దేశాలకు.. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. బవేరియన్ కంపెనీతో కుదిరిన వ్యూహాత్మక ఒప్పందంపై .. హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ కంపెనీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. ఒప్పందంలో భాగంగా తొలుత టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగనున్నది. ఆ తర్వాత వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రక్రియ జరుగుతుంది. దిగువ, మధ్య ఆదాయ దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేయాలన్న టార్గెట్‌తో రెండు ఫార్మాల కంపెనీలు డీల్ చేసుకున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తర్వాత.. రెగ్యులేటరీ ఆమోదం కోసం కంపెనీ ప్రయత్నించనున్నది. ఆ తర్వాత కమర్షియల్‌గా చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేస్తారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఉత్పత్తి కేంద్రంలోనే వ్యాక్సిన్ తయారీ జరగనున్నది. బయోలాజికల్–ఈ సంస్థ దీని ద్వారా కొత్తగా 300 కొత్త ఉద్యోగాలను కల్పించనున్నది. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ప్రపంచ దేశాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టును చేపట్టినట్లు బీఈ వెల్లడించింది. అమెరికాలో చికున్ గునియా వ్యాక్సిన్‌కు ఆమోదం దక్కింది. 12 ఏళ్ల వయసు పిల్లలు కూడా అక్కడ ఆ వ్యాక్సిన్ ఇస్తున్నారు. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా ధాట్ల తెలిపారు. దిగువ, మధ్య ఆదాయ దేశాల ప్రజలకు చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వ్యాక్సిన్ ఉత్పత్తి విధానం, సక్సెస్‌ఫుల్ ట్రాక్ రికార్డు వల్ల.. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదర్చినట్లు ఆమె తెలిపారు. తమ కంపెనీ వద్ద ఉన్న అడ్వాన్స్‌డ్, నిష్ణాత తయారీ టెక్నాలజీతో.. పేద దేశాల ప్రజలకు వ్యాక్సిన్‌ను అందించనున్నట్లు ఆమె వెల్లడించారు. తమ ప్రయత్నం ద్వారా ప్రపంచవ్యాప్తంగా చికెన్ గున్యా వ్యాధి నియంత్రణలోకి వస్తుందని, తద్వారా ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలపడుతుందని ఆశిస్తున్నట్లు మహిమ పేర్కొన్నారు. చికెన్ గున్యా వ్యాక్సిన్‌కు గ్లోబల్ యాక్సెస్ దక్కేందుకు.. బీఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బవేరియన్ నార్డిక్ కంపెనీ సీఈవో పౌల్ చాప్లిన్ తెలిపారు. చిక్ వీఎల్‌పీ పేరుతో వ్యాక్సిన్ రూపొందిస్తున్నారు. దీన్నే వీఎల్పీ రికాంబినాంట్ ప్రోటీన్ వ్యాక్సిన్‌గా పిలుస్తారు. చికెన్ గున్యా వైరస్‌ను ఆ ప్రోటీన్ వ్యాక్సిన్ అదుపులోకి తీసుకువస్తుంది. 12 ఏళు దాటిన వారికి ఈ వ్యాక్సిన్ ఇస్తారు.

## రైతు పొలంలో నోట్ల కట్టాలు..?

నల్లగొండ,ఫిబ్రవరి25(సాక్ష్యం): రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి–అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

### గాలిలో తగ్గుతున్న నాణ్యత ప్రమాణాలు
### 24న ఏకంగా 431 ఏక్యూఐ నమోదు
### సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణం

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): హైదరాబాద్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యంతో.. పరిస్థితి ఆందోళనకరంగా మారగా.. ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా.. సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. సనత్‌నగర్‌లోని ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సోమవారం (ఫిబ్రవరి 24న) రోజున ఏకంగా 431 ఏక్యూఐ నమోదైంది. సోమవారం మధ్యాహ్నం 3.05 గంటల ప్రాంతంలో ఈ వ్యాల్యూ నమోదైనట్టు పేర్కొన్న టీజీపీసీబీ అధికారులు.. క్రమంగా ఈ లెవెల్స్ తగ్గుతూ వచ్చినట్టు తెలిపారు. మరోవైపు.. నగరంలో సగటున 108 ఏక్యూఐ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు.. జూపార్క్‌లో 135, పటాన్ చెరువులో 112 తప్ప గ్రేటర్లో గాలి నాణ్యతను సూచించే 14 స్టేషన్లలో ఎక్కడా 100 ఏక్యూఐ దాటలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లో గాలి నాణ్యత 0 నుంచి 50లోపు నమోదైతే ఆ గాలి స్వచ్ఛంగా ఉన్నట్టని.. అదే 51 నుంచి 100 వరకు ఉంటే గాలి నాణ్యత సంతృప్తికర స్థాయిలో ఉందని తెలిపిన అధికారులు.. 101 నుంచి 200 మధ్య ఉంటే కాస్త అనారోగ్యకరమని, 200 నుంచి 300 వరకు ఉంటే పూర్ క్వాలిటీ అని, 301 నుంచి 400 వరకు ఉంటే వెరీ పూర్ క్వాలిటీ అని పేర్కొన్నారు. ఇక.. 401 నుంచి 500 వరకు ఉంటే మాత్రం అది అత్యంత ప్రమాదకర స్థాయి అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో.. సోమవారం సనత్నగర్లో 431 ఏక్యూఐ నమోదు కావటం కాస్త ఆందోళన కలిగించే అంశంగా అధికారులు పేర్కొన్నారు. గతేడాది.. నవంబర్ 25వ తేదీన సనత్నగర్లో 298, డిసెంబర్లో 229, జనవరిలో 171 ఏక్యూఐ నమోదైంది. అయితే.. సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం కావడంతో అక్కడ సాధారణంగానే అసాధారణ వ్యాల్యూస్ నమోదవుతుంటాయని అధికారులు తెలిపారు. అయితే.. ఎప్పుడూ లేనంతగా సోమవారం రోజున ప్రమాదకర స్థాయిలో వ్యాల్యూస్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉంటే.. హైదరాబాద్లోని సనత్ నగర్లో ఎయిర్ క్వాలిటీ లెక్కించే మీటర్ పక్కన.. రెండు కంపెనీలకు చెందిన జనరేటర్లు ఉన్నాయని టీజీ పీసీబీ సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ తెలిపారు. ఒక్కోసారి గాలి ఎక్కువ వీచినప్పుడు ఎయిర్ క్వాలిటీ లెవల్స్ పడిపోతుంటాయని చెప్పుకొచ్చారు. జనరేటర్ల కారణంగానే సోమవారం మధ్యాహ్నం 431 ఏక్యూఐ నమోదై ఉండొచ్చని.. దానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. కాగా.. సనత్నగర్లో ఉన్న మీటర్ను అక్కడి నుంచి మారుస్తామని ప్రసాద్ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రాజీనామా చేస్తారా

### సిఎం రేవంత్‌రు ఎంపి రఘునందన్ రావు సవాల్

సిద్దిపేట,ఫిబ్రవరి25(సాక్ష్యం): ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# సర్వాంగ సుందరంగా వేములవాడ

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాలు పర్యవేక్షించారు. శివరాత్రి సదర్భంగా రాత్రి 9 గంటలకు నిశిపూజ, అనంతరం మహాశివరాత్రి పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాజాతర కోసం భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. యాత్రికుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్ట్యా మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలనే లక్ష్యంతో పనులను దాదాపుగా పూర్తి చేశారు. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. వివిధ ప్రాంతాలలో బాధ్యతలు కేటాయించారు. జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఆలయ పారిశుధ్య సిబ్బందితోపాటు తాత్కాలికంగా ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య కార్మికులను రప్పించింది. చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది. పోలీసు అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ అధికారులతోపాటు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, సెస్, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, అగ్నిమాపక విభాగం తదితర ముఖ్య శాఖల అధికారులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఇబ్బంది లేకుండా జరగడానికి వీలుగా ప్రత్యేక అధికారులను నియమించి ప్రాంతాలు, అంశాల వారీగా బాధ్యతలు కేటాయించారు. యాత్రికులకు వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతరకు వచ్చే భక్తులకు సమాచారం తెలియడానికి వీలుగా పట్టణంలో పలు చోట్ల జాతర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు, చిత్రాలతో కూడిన మ్యాపుల ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేములవాడకు చేరుకోవడానికి వీలుగా ఆర్టీసీ సంస్థ హైదరాబాద్, వరంగల్, నర్సంపేట, కోరుట్ల మెట్‌పల్లి, ఆర్మూర్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కొండగట్టు తదితర ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. మహాశివరాత్రి వేడుకలకు రాజన్న జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. శివరాత్రి సందర్భంగా శివభక్తులు భక్తి శ్రద్ధలతో గండదీపాన్ని వెలిగించి పరవశించి పోతారు. జిల్లాలోని శివాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. స్వయంభూ దేవస్థానాలు, పురతాన ఆలయాల్లో శివరాత్రి వేడుకలు సోమవారం ప్రారంభంకానున్నాయి. మంగళ, బుధ వారాల్లో కొనసాగనున్నాయి. మంగళవారం మహాశివరాత్రి వేడుకలను జరుపుకోనున్నారు. జిల్లాలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి లక్షలాది మంది భక్తులు తరలిరావడం మొదలైంది. శివాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. ధర్మపురి శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలోమహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని స్వామి వారలకు అభిషేకం, మహాలింగార్చన, కల్యాణం పూజాది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఇప్పటికే ఆలయానికి రంగులు వేయించి నట్లు ఆయన వివరించారు. విద్యుత్ దీపాలతో అలంకరణ చేయించి, భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, మంచి నీటి వసతి కల్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రి సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు భక్తుల అభిషేకాలు, దర్శనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 వరకు మహాలింగార్చ న, రాత్రి 11 నుంచి ఒంటి గంట వరకు లింగోద్భవ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 1 నుంచి 3 వరకు శివకళ్యాణం, ప్రాత:కాలం 3 నుంచి 4 వరకు రథోత్సవం ఉంటుందని వివరించారు. అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి ఆలయంలోనూ శివరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. టెంట్లు, మంచి నీటి వసతులు కల్పించారు. అలాగే గోదావరితీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సారంగాపూర్ మండలం పెంబట్ల, కోనాపూర్ లోని దుబ్బరాజన్న జాతర బ్రహోత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారం భమయ్యాయి. స్వామివారి సన్నిధిలో పుణ్యహవచన, అంకురార్పణ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను వెదురు తడకలతో చలువ పందిళ్లు, రంగు రంగుల విద్యుద్దీపాలతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరిం చారు. కోటిలింగాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధిక సంఖ్యలో భక్తులు గోదావరి స్నానాలకు వస్తారని తగిన ఏ ర్పాట్లు పూర్తి చేశారు. చలువ పందిళ్లు, మహిళలు



దుస్తులు మార్చు కోవడానికి గదులు, మంచి నీటి సౌకర్యం కల్పించారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో ఆలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాన్ని చదును చేశారు. ముక్తేశ్వర స్వామి ఆలయంతో పాటు, శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో, స్వయంభూ కట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. హన్మకొండ వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేళ పాంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు కోలాహలంగా జరుగుతాయి. రుద్రేశ్వరి, రుద్రేశ్వరులకు మంగళస్నానాలు చేయించి వధూవరులుగా చక్కగా అలంకరిస్తారు. బుధవారం ఉదయం మూడింటికే స్వామికి సుప్రభాత సేవ, మంగళవాయిద్య సేవ, మహాగణపతికి నవరసాభిషేకం నిర్వహించిన తర్వాత రుద్రేశ్వరుడికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం చేస్తారు. సాయంత్రం ఆరింటికి శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహిస్తారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో విశేషంగా మహా రుద్రాభిషేకం ఉంటుంది. శివరాత్రి మర్నాడు స్వామికి నాకబలి, సదస్యం కార్యక్రమాలు ఉంటాయి. పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయి. కాకతీయుల కళావైభవానికి, భక్తి పారవశ్యానికి నిలయం వేయి స్తంభాల దేవాలయం. వేయి స్థంబాల పేరుతో నిర్మితమైన ఆలయ వైభవం నేటికి కొనసాగుతుంది. ఈ దేవాలయంలో శివలింగాన్ని రుద్రేశ్వరస్వామిగా కొలుస్తారు. అంతేకాదు వేయిస్థంభాల దేవాలయానికి మరో విశిష్టత ఉంది. భక్తి భావంతో పాటు ఆలయంలో శిల్పకల ఉట్టిపడుతుంది. వేయిస్తంభాల దేవాలయాన్ని త్రికుటాలయంగా పిలుస్తారు. ఇక్కడ శివునితోపాటు విష్ణుమూర్తి, సూర్య భగవానుడు కొలుపుదీరాడు. 850 ఏళ్ల ఘనచరిత కలిగి దేశంలోనే ప్రముఖ పర్యటక ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందీ ఆలయం. రుద్రేశ్వరాల యంగానూ దీనికి పేరుంది. క్రీ.శ. 1163లో కాకతీయుల రాజు రుద్రదేవుడి హయాంలో వేయిస్తంభాల ఆలయాన్ని నిర్మించారు. వేయి స్తంభాలతో ఆలయంతో పాటు ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరనీగా తీర్చిదిద్దారు. కాకతీయు నిర్మాణం పూర్తి కావడానికి 80 సంవత్సరాలు పట్టినట్లు చరిత్ర చెబుతుంది. శైవ క్షేత్రాల్లో సాదారణంగా శివునికి, శివలింగానికి ఎదురగా నందీశ్వరుడు ఉంటారు. కానీ వేయిస్తంభాల దేవాలయంలో బిన్నంగా సూర్యభగవానుడు కొలువై ఉంటారు. ఈ ఆలయం మరో విశిష్టతను కల్గిఉంది. త్రికూటాలయంగా నామకరణం చేసి శివునికి ఎడమై వైపున విష్ణుమూర్తిని, ఎదురుగా సూర్యభగవానున్ని ప్రతిష్టించారు. విష్ణుమూర్తికి నిత్య కళ్యాణం మచ్చతోరణం అన్నట్లు నిత్యపూజలు జరుగుతాయి కాబట్టి విష్ణుమూర్తికి ఎదురుగా నందీశ్వరుడి విగ్రహం విగ్రహం వెనకాల కళ్యాణమండపం నిర్మించారు రుద్రదేవ మహారాజు. ఇక్కడ శివునితోపాటు విష్ణుమూర్తి, సూర్యభగవానుడు నిత్య పూజలు అందుకోనేవారు. ఉత్సవాల వేళ చుట్టూ మిరుమిట్లు గొలిపే విద్యుత్తు దీపాల అలంకరణ, పుష్పాలంకరణతో ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి నాడు ఆలయంలో స్వామివారికి మహాన్యాసపూర్వక అభిషేకంతో పాటు నిరంతరం అభిషేకాలు చేయనున్నారు. ఆలయం తరపున నిర్వహించే 'పెద్దపట్నం' ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ వైవిధ్య పూజా కార్యక్రమం తెలంగాణకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీనికోసం భారీగా భక్తులు తరలిరానున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇవో తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. భారీగా భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పట్నం' అంటే స్వామికి కల్యాణం చేయడం. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లికి
ముందు 'పోలు' (బియ్యంతో పోయడం) కార్యక్రమాన్ని కొమురవెల్లిలో వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహిస్తారు. ఆలయం వద్ద 'పట్నం' వేయడమంటే స్వామికి కల్యాణం చేసినట్లుగా భక్తులు భావిస్తారు. శివరాత్రి నాటి అర్ధరాత్రి పంచవర్ణాలతో పెద్దపట్నం వేస్తారు. క్వింటాళ్ల కొద్దీ పసుపు, కుంకుమ, తంగేడు ఆకులతో తయారైన చూర్ణం, బియ్యపు పిండిని వినియోగిస్తారు. పట్నం వేయడం పూర్తయ్యాక ఆలయ అర్చకులు స్వామి ఉత్సవ విగ్రహాలను పూరేగింపుగా తీసుకొచ్చి పెద్దపట్నం వద్ద నిలిపి, పూజలు నిర్వహిస్తారు. అక్కడే స్వామి కల్యాణం నిర్వహిస్తారు. తెల్లవారుజాము కాగానే గర్భాలయంలోనుంచి వీరశైవులు ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి పట్నం చుట్టూ ప్రదక్షిణలు చేసి పట్నం తొక్కడం ప్రారంభించిన అనంతరం భక్తులు మల్లన్నను స్తుతిస్తూ పట్నంపై చిందేస్తూ తన్మయత్వం చెంది స్వామివారిని దర్శించుకుంటారు. పట్నాన్ని తిలకించి చిందేస్తే తమ కష్టాలు కడతేరతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యాదవపూజారులు ఆధ్వర్యంలో జానపద కళాకృతిలో యాదవసంప్రదాయం ప్రకారం తోటబావి ప్రాంగణంలో పెద్దపట్నం వేసి స్వామివారికి కల్యాణం నిర్వహించనున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని తోటబావి ప్రాంగణంలో వేసే పెద్దపట్నానికి వైవిధ్యం, విశిష్టత ఉంది. మల్లన్న వీరశైవుల ఆడబిడ్డ మేడలాదేవీతో పాటు యాదవుల ఆడపడుచైన గొల్లకేతమ్మను వివాహమాడిన తరుణంలో స్వామివారు ఇక్కడ రెండురకాలుగా పూజలందుకుంటారు. వీరశైవులు బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా వేదమంత్రోచ్చారణలతో స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. అలాగే యాదవపూజారులు తమ ఆచారం ప్రకారం పంచవర్ణాలతో పట్నం వేసి కల్యాణం నిర్వహిస్తారు. పట్నం వేయడానికి ముందు ఒగ్గుపూజారులు పల్లకిలో ఊరేగింపుగా స్వామివారిని తీసుకెళ్లి కోనేటిలో స్నానమాచరింపచేసి శుద్ధిచేసి గంగదీపంపెటి గంగతెప్ప వదులుతారు. మల్లన్న ,కేతలమ్మ, మేడలాదేవిలకు నూతనవస్త్రాలను సమర్పించి సుంకు పడతారు. గొంగళిలో బియ్యంపోసి మైలపోలు తీస్తారు. స్వామివారు ధరించే త్రిశూలం, ఢమరుకాలను నెలకొల్పిన అనంతరం పెద్దపట్నం పైకి ఆవాహనం చేస్తారు.
ఏడుపాయల జాతర ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు వైభవంగా జరగనుంది. శివరాత్రి కోసం ఇక్కడికి వేలాదిగా భక్తులు రానున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరగతాయి. ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో పూరేగిస్తారు. ఈ బండ్ల పూరేగింపు రసరమ్యంగా సాగుతుంది. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాష్ట్ర ఉత్సవం కావడం, లక్షలాదిగా భక్తులు తరలిరానుండడాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. గలగలపారే మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నానాలు చేసి, కోరిన కోర్కెలు తీర్చే శక్తిగా కీర్తించే వనదుర్గా మాతను దర్శించుకుని తరిస్తారు. ఏడుపాయలలోని ఆలయం ఏడాది పొడుగునా నిత్యం దీపధూప నైవేద్యాలతో అలరారుతోంది. మంజీరా ఏడుపాయల్లో ఓ పాయ ఒడ్డున రాతిగుహలో వనదుర్గామాత కొలువై ఉంది. , కొట్టొచ్చినట్టుండే అమ్మవారి రూపం ఆకట్టుకుంటుంది. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో మొత్తం పది చోట్ల జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడాన్ని దృష్టిలో ఉంచుకుని జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసారు. లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రాంగణంలో పరిశుభ్రత నెలకొల్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఉండేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేసారు.

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

**ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

నల్లగొండ,ఫిబ్రవరి25(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తి

**పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...**
**ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి25(సాక్ష్యం): హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హొటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని



తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటికి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్టు విరరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటికి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.


बैंक ऑफ़ इंडिया
Bank of India

ఇంజాపూర్ బ్రాంచ్, ఇం.నం. 3-25/1, జిల్లా పరిషత్ స్కూల్ పక్కన, ఇంజాపూర్ గ్రామం, హయత్‌నగర్ మండలం, తెలంగాణ రాష్ట్రం -501510. ఫోన్ నం. 9573821199, ఇ-మెయిల్: injapur.telangana@bankofindia.co.in

**కారు హైపోథెకేషన్ కోసం అమ్మకపు నోటీసు**

బ్యాంకుకు తాకట్టు పెట్టిన ఈ క్రింది వాహనాన్ని **17-03-2025న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** అనే ప్రాతిపదికన పబ్లిక్ వేలం ద్వారా అమ్మకానికి ఉంచుతామని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**రుణగ్రహీత పేరు: జరుపుర్ల పెంటియ నాయక్,** 17-1-391/I/J4/85, సింగరేణి కాలనీ, సైదాబాద్ -500059 తెలంగాణ., **బకాయి మొత్తం: రూ.6.45 లక్షలు** మరియు ఛార్జ్ చేయని వడ్డీతో పాటు ఖర్చులు, వ్యయాలు మొదలైనవి.

**వాహనం వివరణ: కారు (మారుతి ఎర్టిగా VDI స్మార్ట్ హైబ్రిడ్ BS IV_ SUV_ డీజిల్); Mfg సంవత్సరం: 2017) రిజిస్ట్రేషన్ నెం. TS07 UE 7120.**

**రిజర్వ్ ధర: రూ.3,60,000/-**

**అమ్మకపు తేదీ & సమయం: 17-03-2025, ఉ. 11.00 నుండి మ. 01.30 వరకు** (అమ్మకం ముగిసే వరకు పొడిగింపులు).
**అమ్మకపు విధానం: మా బ్రాంచ్ ప్రాంగణంలో టెండర్ విధానంలో బహిరంగ వేలం ద్వారా.**
**స్థలం: బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంజాపూర్ బ్రాంచ్, ఇంటి నెం.3-25/1, జిల్లా పరిషత్ పాఠశాల పక్కన, ఇంజాపూర్ గ్రామం, హయత్‌నగర్ మండలం, T.S-501510.** మరిన్ని వివరాలకు / అమ్మకపు నిబంధనలు మరియు షరతుల కోసం పైన పేర్కొన్న చిరునామాలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ - టెల్ నెం.9573821199 ను సంప్రదించండి.

తేది: 26-02-2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు



ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 25 (సాక్ష్యం న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఈసీ ధనాకర్ కృషితో, మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో సోడి గణేష్, కుర్సం రమేష్, వంకాయల సమ్మయ్య ముడు కుటుంబాలను చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాజేష్ వర్మ మాట్లాడుతూ ఈ మూడు కుటుంబాల వారు బహుజన్ సమాజ్ పార్టీ లో చేరడం ఎంతో శుభ పరిణామమణి ప్రస్తుత పరిస్థితుల్లో బహుజన వాద రాజకీయాల్లో భాగస్వామ్యం అవ్వడం వారి చైతన్యానికి నిదర్శనం అన్నారు.ఈ కుటుంబాలకి బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఎస్టీ ఎస్సీ బీసీ రాజ్యాధికారానికై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రామ్ బాబు,ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు కటి నేత్రానందు, ప్రధాన కార్యదర్శి బొల్లే సతీష్ సోడి గణేష్, పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



*మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా.

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సూచన మేరకు మండల కేంద్రమైన శివంపేటలో ఓటర్లను కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేని ప్రభుత్వ ఉద్యోగాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 13 నెలల్లోని 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తుచేస్తూ మరిన్ని ఉద్యోగాల కల్పన కొరకు అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ బిజిలిపురం సత్తయ్య వంజరి గౌరీ శంకర్ కములయ్య గారి వెంకటేష్ బాసంపల్లి ప్రభు లింగం గౌడ్ దేవుని బోయిన కృష్ణ మెతుకు మల్లేష్ కమ్మరి ఆచారి వర్రీ మల్లేష్ యాదవ్ షేక్ అలీ బిస్కుందు నాగేష్ వజ్జె నాగేష్ ఇసారపు రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లస్కరి ఆంజనేయులు బిస్కుందు సంతోష్ కుమార్ మహమ్మద్ షబ్బీర్ పాషా మహేష్ యాదవ్ మ్యాస నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంకురార్పణతో మొదలైన మహా శివరాత్రి వేడుకలు

**కోదాడ ఫిబ్రవరి 25 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని తొగ్రాయి గ్రామంలో ఉన్న ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదు రోజులపాటు జరగనున్న మహా శివరాత్రి వేడుకలు నేడు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామి వార్లకు నూతన పట్టు వస్త్రాలు యాదా శ్రీనివాసరావు-మీనా, ఉపేందర్-సంగీత దంపతులు అందజేశారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, చిల్లా వేంకటేశ్వర్లు, అమరబోయిన నాగరాజు, మునగ మధు మధు, నామాల లక్ష్మీనారాయణ, ముక్కా



రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం ట్రేడర్స్ ఓపెనింగ్ వేడుకలో యువ నాయకులు



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్ )**నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల వాసర్ గ్రామ ఆప్పుడు అఫ్రోజ్ గారి నూతన గృహప్రవేశం ట్రేడర్స్ ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి, నగేష్ శెట్కార్, సాగర్ శెట్కార్, ముందుగా అఫ్రోజ్ కు కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రెసిడెంట్ తాహెర్ ప్రకాష్ పటేల్. జగదీష్.. బి రాజు.బాబు.షాదుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**చిట్యాలఫిబ్రవరి 25 (సాక్ష్యం):** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోనిహైస్కూల్ లోని విద్యార్థిని, విద్యార్థులు మంగళవారం విజయవాణి స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి విధులు నిర్వహించారు. మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఆనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరీ రాజు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప, సంగీతా, సుజాత, స్రవంతి, మాధవి, ప్రవళ్ళిక, సుమలత, ఇందిరా పాల్గొన్నారు.

# సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో పట్టబద్రుల ఎమ్ఎల్సీ ఎన్నికల ప్రచారం



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్లు కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ టు 2 మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి గెలిపించాలని కోరిన టీజే ఎల్ ఎల్ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మ న్ రామ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్,సదాశి వపేట మండల పార్టీ అదేక్షులు సిద్దన్న,పట్టణ అధ్యక్షు డు మునిపల్లి సత్యనారాయణ, మరియు కాంగ్రెస్ నాయ కులు పిల్లోడి విశ్వనాథం, పట్నం సుభాష్, గుండు రవై, శరత్ తదితరులు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి



మరిపెడ మండల బీజేపీ అధ్యక్షురాలు భూక్య మంగమ్మ లింగం నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 సాక్ష్యం న్యూస్** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మరిపెడలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మరిపెడ మండల అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ , జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ,కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల , ఎన్నికలు ఈనెల 27వ తారీఖున జరగబోతున్నాయి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజి రెడ్డి , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమరయ్య , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సర్వోత్తం రెడ్డి ముగ్గురు ఎమ్మెల్సీలనుగెలిపించాలని గత నెల రోజులుగా బిజెపి ప్రచారం చేస్తుంది. పార్టీ యంత్రాంగం, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ వ్యవస్థ అందరూ సీరియస్ గా ఇన్వాల్వ్ అయి సమన్వయంతో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నారు.దీన్ని చూసి ఓర్వలేక, తట్టుకోలేక, ఎట్లైనా చేసి ఓడగొట్టాలని కుప్రయత్నంలో భాగమే.. డబ్బులు ఇచ్చి టికెట్లు తెచ్చుకున్నారు,నాయకులను కించపరిచారు..అంటూ చేస్తున్న విష ప్రచారం.

మోడీ గారి దూరదృష్టిని చూడండి :పట్టభద్రుల్లారా మోడీ నాయకత్వంలో 2024- 25 లో నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించాలనే ప్రయత్నం చేస్తున్నారు. 25- 26 బడ్జెట్లో కూడా నడుస్తున్న పరిశ్రమలకు మద్దతివ్వడం, కొత్తగా పరిశ్రమలు పెట్టుకునే వారికి, వ్యాపారం చేసేవారికి, స్టార్ట్ అప్ ల కోసం పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న సందర్భం మీకు తెలుసు.నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం బీజేపీ కార్యాచరణ ప్రకటిస్తే.కాంగ్రెస్ పార్టీ కేవలం మాటలు చెప్తుంది.అబద్ధాలాడి కాలం గడుపుతుంది.బిజెపి కమిట్మెంట్తో పనిచేస్తుంది.

**కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తుంది :** టీచర్ల విషయంలో 317 జీవోను, జరిగిన అక్రమాలను సవరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు సవరించలేదు.ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయి.ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా 15 నెలలుగా అందడం లేదు. చివరికి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ రావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. హెల్త్ కార్డులు ఇతర సమస్యల గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపి మోసం చేసింది.మోసం చేసిన పార్టీకి ఓటు వేద్దామా ?పోరాటం చేయగలిగిన సత్తా ఉన్న బిజెపికి ఓటు వేద్దామా ఆలోచించండి.టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాం. మేధావులారా, టీచర్లు, నిరుద్యోగ యువత..ఒకటికి నాలుగు సార్లు ఆలోచన చేయండి..ఈ సర్కార్ అంకుశం పట్టుకుంటే తప్ప సమస్యలు పరిష్కారం చేసేలా లేదు.పోరాటం చేసి మీ సమస్యలను పరిష్కరించే బిజెపికి అండగా ఉండాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బానోతు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధన రాజకీయాలను ఓడిద్దాం.! ఉద్యమ నాయకుడిని గెలిపిద్దాం..!!

*టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి.

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** కరీంనగర్ ,మెదక్ ,అదిలాబాద్ నిజామాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి యెర్రగుంట అశోక్ కుమార్ నుఈ నెల 27 గురువారం నాడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలని అన్నారు.నిజాయితీ పరుడు ఉపాధ్యాయునిగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన వై ,అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు చేయాలని వెంకట్ రామ్ రెడ్డి అన్నారు.అశోక్ కుమార్ తెలంగాణ ఉద్యమ సమయం లో కూడా జేఏసీ చైర్మన్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగినవ్యక్తి అని అశోక్ కుమార్ ను గెలిపిస్తే తప్పకుండా సమస్యల పట్ల మండలి లో గళం విప్పుతాడని దయచేసి మొదటి ప్రాధాన్యత ఓటు వై ,అశోక్ కుమార్ కు ఇవ్వాలని టి పి టి ఎఫ్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు గౌడ్ కోరారు.



ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయ పత్రిక మాజీ ఎడిటర్ పురుషోత్తమ శర్మ ,యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, మండల ప్రధాన కార్యదర్శి వరగంటి సంతోష్ కుమార్,సభ్యులు జీవారత్నం లు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు



విద్యుత్ శాఖ ఎస్ ఈ జె .నరేష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 సాక్ష్యం న్యూస్** రూ. 9.23 లక్షలతో బ్రేకర్ ఏర్పాటు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ జె.నరేష్ అన్నారు. మండలంలోని ఎల్లంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రేకర్ ను ఎస్ఈ నరేష్ మంగళవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న గూడూరు మండలం విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, మరిపెడ మండలం వీరారం, బోట్యతండ గ్రామాలకు ఒకటే బ్రేకర్ ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడేది అన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడవలసి వచ్చిందన్నారు. వారి అభ్యర్థన మేరకు వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షల నిధులు వెచ్చించి సపరేట్గా బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ఈ ఇరు గ్రామాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం ఉండదని ఈ తెలిపారు. ఈ రెండు గ్రామాలకు ఈ రోజు నుంచి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కారానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ డి ఈ సునీత దేవి, ఔట్రూర్ డి ఈ మధుసూదన్, మరిపెడ ఇంచార్జ్ ఏడిఈ, ఎల్లంపేట ఏఈ బి. అజయ్, ప్రొడక్షన్ ఏడీఈ లోకనాథ్ రెడ్డి, డిఈ విద్యాసాగర్, చిన్న గూడూరు ఏఈ నవ్య, ఎల్లంపేట సబ్ ఇంజనీర్ రుబీనా, లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులు అయి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్ లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్,కవిత,ఆదిలక్ష్మి,సారిక పాల్గొనగా స్వయం



పరిపాలన దినోత్సవంలో విధ్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారిగా శ్రీనాథ్, మండల విద్యాశాఖ అధికారిగా అనన్య, ప్రధానోపాధ్యాయినిగా కళానిధి,ఉపాధ్యాయులుగా వ్యవహ రించారు.

# ఈఓ వైఖరికి నిరసనగా కలెక్టర్ ఎదుట బైటాయించిన జర్నలిస్టులు





**సాక్ష్యం (పాపన్నపేట ఫిబ్రవరి 25)పాపన్నపేట :** ఈఓ చంద్ర శేఖర్ వైఖరి ని నిరసిస్తూ జిల్లా కలెక్టర్ ముందు విలేకరులు బైటాయించిన సంఘటన మంగళ వారం ఏడుపాయల్లో చోటు చేసు కుంది. ఈ నెల 26 నుండి ఏడుపాయల లో జరుగ నున్న మహా జాతరకు సంభందించి ఈఓ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని కలెక్టర్ రాహుల్ రాజ్ కు చెప్పారు. జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమా వేశాలు, జరిగినా వివరాలు తెలపడం లేదని అన్నారు. ఏడుపాయల్లో నెల కొన్న సమస్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, మెదక్ ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇక ముందు జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని హామీ ఇవ్వడం తో, వారు నిరసన విరమించారు. ఆందోళనలో టియు డబ్ల్యూ జే ఐ జేయూ రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్, మోహన్ రాజ్, శివ చరణ్ సింగ్, సుమన్, నర్సింలు, మల్లేశం, భాస్కర్, శ్రీను, సత్యనారాయణ, శ్యామ్, కిరణ్ మరియు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పాపన్నపేట మండల అధ్యక్షుడు మల్లొడ్డి కృష్ణ టీ వై జె ఎఫ్ సభ్యులు సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 25 దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన పేర్ల రాజేష్ అనారోగ్యంతో మంగ ళవారం మృతి చెందినారు. రాజేష్ పార్థివదేహానికి జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ నివాళులు అర్పించి, మృతుడి కు టుంబానికి ఆర్థికసాహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పోడిశెట్టి భాస్కర్, చిత్తలూరి వెంకటేశ్వర్లు, జహంగీర్ బోర అజయ్, వీరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## వరి పొలాలను సందర్శించిన ఏవో



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 25 ,(సాక్ష్యం న్యూస్ );** అన్నారం ,కమలాపురం గ్రామంలోని వరి పొలాలను ఎ. ఓ రాహుల్ రెడ్డి, ఎ ఈ ఓ లక్ష్మణ్ రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ వరి పంటలో సంక్రామించే చీడపిడలు, తెగుల నివారణకు చేపట్టవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బత్తుల శ్రీను, మాటూరి శ్రీను,పోనుగంటి వీరన్న , రైతులు , తదితరులు,పాల్గొన్నారు

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం



**దేవరకొండ; నేరేడుగొమ్ము: ఫిబ్రవరి 25 (సాక్ష్యం)** నేరడుగొమ్ము మండల కేంద్రంలోని . బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు కోసం మండల శాఖ ఆధ్వర్యంలో హై స్కూల్ మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో టీచర్ టు టీచర్ ఓటర్లను కలవడం జరిగింది .ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ మాట్లాడుతూ జాతీయవాదం తోడుగా స్ఫూర్తివంతమైన, నిజాయితీ గల నాయకుడైన సరోత్తం రెడ్డి కె ఓటుని వేసి గెలిపించాలని. ఉపాధ్యాయులు మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో. నేరేడుగొమ్ము మండల ప్రధాన కార్యదర్శి నాగిల్ ఆంజనేయులు. బిజెపి చందంపేట మండల అధ్యక్షుడు.గుంటోజు వినోద చారి .మండల ప్రధాన కార్యదర్శి జింకల శ్రీశైలం. శివ చారి తదితరు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**దేవరకొండ; ఫిబ్రవరి 25 (సాక్ష్యం)** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ ఎల్ బి సి)టన్నెల్ లో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ఐబి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క . మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.

## జెడ్పిసిఈఓ ఆకస్మిక తనిఖీ



**చిట్యాల ఫిబ్రవరి 25 (సాక్ష్యం):** చిట్యాల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంచినీటి సరఫరా, ఉపాధి పథకాలపై జరుగుతున్న సమీక్ష సమావేశాన్ని మంగళవారం జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, ఎంపీఓ సత్యనారాయణ, ఏపీవో శ్రీలత, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా!

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండలం పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన కొత్తల శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన చిన్ననాటి పదవ తరగతి పూర్వ స్నేహితులు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈరోజు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ నవీన్, గేనబోయిన రాజు, కొత్తల మల్లేష్, లాలోళ్ళ నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు



*మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 25 తొర్రూర్ ప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెల్లికుదురు, తొర్రూరు ఇమేజింగ్ స్కానింగ్, అమ్మ మల్టీస్పెషాలిటీ తొర్రూరు స్కానింగ్ సెంటర్లను మంగళవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరినీ 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు చెకప్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిచే, మూడు నాలుగు చెకప్లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడే లాగా చూడాలని అన్నారు. స్కానింగ్ సెంటర్ తనిఖీలో భాగంగా మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లో ధరల పట్టిక తెలుగులో బోర్డు రాయించాలని, స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలను ఇంటి పేరుతో యుక్తంగా రాయాలని, మొదటి కాన్పు, రెండవ కాన్పు, ఆడ, మగ మరియు వయస్సు, ఎఫ్ ఫామ్ లో రాయాలని, ఎఫ్ ఫామ్ లు ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



*దాట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 25 దంతాలపల్లి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతనలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో హెచ్ ఎం మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా విద్యార్థులు తమ తమ పాత్రను ఎంతో చక్కగా పోషించి న్యాయం చేసినందుకు, విద్యార్థులు సహకరించినందుకు శుభాకాంక్షలు తెలియ చేస్తూ, ముందుతరం భావి భారత పౌరులను తీర్చి దిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది అని, ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో పాల్గొన్న మా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా జంపాల కావ్యశ్రీ, హెచ్ ఎం గా శేరు శ్రావిక, డిప్యూటీ డిఈఓ గా సంధ్య, ఎం ఇ ఓ గా ఉషారాణి తో పాటు కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్ర ఎంతో చక్కగా పోషించడం సంతోషకరం అని అభినందనలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి,యాక స్వామి, మాధవి, రిషిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఎంసి కళాశాలలో 'ప్రాజెక్ట్ వర్క్‌పై ఒక రోజు విద్యార్థి అభివృద్ధి సదస్సుకు అనూహ్య స్పందన'

**ఖైరతాబాద్ ,ఫిబ్రవరి 25:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్ కళాశాల, ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైసెస్ సంయుక్తంగా 25 వ తేదీ ,మంగళ వారం మధ్యాహ్నం 2:00 గంటలకు లక్డీకపుల్ లోని ఐ ఐ ఎం సి కళాశాల ప్రాంగణంలో "ప్రాజెక్ట్ వర్క్ పై అవగాహన సదస్సు(డిగ్రీ ,పీజీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు) ను ముఖ్య అతిథి గా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అదేవిధంగా కళాశాలలు కూడా జాతీయ విద్యా విధానం 2020 సూచించిన విధంగా సమాజ అవసరాలకు ఉపయోగపడే వివిధ రకాల సాంకేతిక కోర్సులను అందించాలి అన్నారు. హైదరాబాదులో ఉన్న అన్ని కళాశాలలోకెల్లా ప్రతినిత్యం విద్యార్థులతో ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహింపచేస్తూ వారిలో ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికితీస్తున్న కళాశాలలు ఒకటి ఐఐఎంసి అని, ఇంకొకటి ఐపిఇ అని తెలియజేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఐ పి ఇ డైరెక్టర్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఐ పి ఇ ,ఐ ఐ ఎం సి కళాశాలలు సంయుక్తంగా గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులలో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రాజెక్టు వర్క్ గైడెన్స్ పైన సదస్సును నిర్వహిస్తున్నాయి. సదస్సు కోఆర్డినేటర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో పరిశోధన పై అవగాహన కలిగించి ఉత్తమ పరిశోధనలు చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని తెలియజేశారు. తదనంతరం





కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్ అతిథులతో కలిసి పరిశోధనా విధానంతో కూడిన "ప్రాజెక్ట్ వర్క్ గైడెన్స్" అనే పాకెట్ డైరీ ని ఆవిష్కరింపజేశారు. సదస్సులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ.పాట్రిక్,ప్రొ. రంజిని,ప్రొ.నరేంద్రనాథ్,,ప్రొ. సత్యనారాయణ ,ప్రొ. కళ్యాణి, డా.స్వాతి, ఐ పి ఇ కి చెందిన ప్రొ. అనంత కుమార్ ప్రొ. రామకృష్ణ,, ప్రొ. చంద్రశేఖర్,ప్రొ. సింజు శంకర్ పరిశోధన విధానం, సమాచార సేకరణ ,సమాచార విశ్లేషణ, నివేదిక రూపకల్పన, పరిశీలనా గ్రంథాల క్రమం మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జంట నగరాలకు చెందిన 50 కళాశాల నుండి 800 పైగా విద్యార్థులు పాల్గొని పరిశోధన గురించి చాలా విషయాలు నేర్చుకున్నామని ఈ సదస్సు మా యొక్క ప్రాజెక్టు వర్క్ చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ఐ ఐ ఎం సి & ఐ పి ఇ వారి ఉచిత కిట్ , ఉచిత పాకెట్ ప్రాజెక్టు వర్క్ గైడ్,ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డా. తిరుమలరావు, డా. సంతోషి , అధ్యాపక ,అధ్యాపకేతర బృందం,స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థి సభ్యులు, విద్యార్థి నాయకులు పాల్గొని వారి యొక్క సహకారాన్ని అందించారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్


**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 సాక్ష్యం న్యూస్:** కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు,పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపర్డెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందనీ, జిల్లాలో (4189) మంది బాలురు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

* జిల్లాఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 25 ,(సాక్ష్యం న్యూస్ );** ఈనెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు.ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు.



# శివరాత్రికి ఉపవాసం టిప్స్

మహాశివరాత్రి శైవభక్తులకు ఎంతో ఇష్టమైన పండుగ. అలాగే ఆ పరమశివుడికి కూడా మహాశివరాత్రి ఎంతో ప్రీతికరమైన పర్వదినం. ఫాల్గుణ మాసంలో చీకటి పక్షంలో పద్నాలుగో రోజున వస్తుంది,శివరాత్రి రోజు భక్తకోటి శివుడికి అభిషేకాలు చేస్తారు. రోజంతా పచ్చి గంగ కూడా ముట్టకుండా ఉపవాసం ఉంటారు. శివనామస్మరణతో రాత్రంతా జాగరణ చేస్తారు. మహాశివరాత్రి సాయంత్రం శివలింగాన్ని పూజిస్తారు. దీపాలు వెలిగించి, రాత్రంతా ఆలయంలో గడుపుతారు. భారతదేశంలోని అనేక దేవాలయాలలో, రాత్రిపూట శివుడు, పార్వతిని అద్భుతమైన ఊరేగింపుగా పల్లకీపై తీసుకువెళతారు.

మహాశివరాత్రి ధ్యానానికి కూడా మంచి సమయం. ఈ రోజు ఉపవాసం ఉండటం వల్ల జీర్ణక్రియ బాగుంటుందని శాస్త్రాలు, పురాణ పండితులు చెబుతున్న మాట. ఆయుర్వేద పరంగా కూడా ఉపవాసం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఆధ్యాత్మికంగా మనిషిని నిశ్చలంగా ఉంచడానికి, మనసును శుద్ధి చేయడానికి ఉపయోపడుతుంది.

మహాశివరాత్రి రోజు మంత్ర జపం, ధ్యానం, జాగరణ చేయడం వల్ల ఆధ్యాత్మిక అవగాహన పెరుగుతుంది. ఉపవాసం ఆధ్యాత్మిక అభివృద్ధికి సహాయపడుతుంది. శరీరంలో శక్తి పెరుగు తుంది. శివరాత్రి సమయంలో ఉపవాసం అంటే శివునికి దగ్గరగా ఉండటం అని అర్థం. పంచేంద్రియాలను దేవుడిపై నిమగ్నం చేస్తూ ఈ ఉపవాసం చేయాలట.

అయితే మన శక్తి, ఆరోగ్యస్థాయిని బట్టి ఉపవాసం చేయాలి. అనారోగ్యంతో ఉన్నవాళ్లు కఠిన ఉపవాసం చేయాల్సిన అవసరం లేదని భక్తితో శివుణ్ణి తలచుకుని, విశ్వాసంతో పూజచేసుకొని, ఉంగలిగితనంత అంటే, ఒక పూట లేదా, ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా ఉపవాసం ఉండి ఓం నమః శివాయ అని జపాన్ని స్మరించుకుంటే, ఆత్మకు శాంతిని, శివుని ఆశీస్సులను అందిస్తుందని పండితులు చెబుతున్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉంటే ఉపవాసాన్ని శక్తిని బట్టి సాధ్యమైనంత తొందరగా ముగించేయాలి.

### ఉపవాస రకాలు

నిర్జల ఉపవాసం.. 24 గంటల పాటు ఆహారం, నీరు కూడా తీసుకోకూడదు. ఆరోగ్యం సహకరిస్తేనే ఈ ఉపవాసం చేయాలి.

జల ఉపవాసం.. రోజంతా ఆహారం లేకుండా నీరు మాత్రమే తాగాలి.

ద్రవ ఉపవాసం.. ఈ ఉపవాసంలో టీ, కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు మాత్రమే తీసుకోవాలి.

పాలు, పండ్ల ఉపవాసం.. పాలు, పండ్లు, పెరుగు, మజ్జిగ, గింజలు మొదలైనవి తీసుకోవచ్చు.

సాత్వికాహార ఉపవాసం.. ఆరోగ్యం బాగా లేకపోతే సగ్గుబియ్యం, మఖానా, డ్రై ఫ్రూట్స్, సాబుదాన కిచిడి, గోధుమ రవ్వతో చేసిన పదార్థాలు ఉడకబెట్టిన బంగాళాదుంపలు వంటి తేలికపాటి సాత్వికాహారాన్ని ఉప్పు లేకుండా తినాలి.

### నీరసం రాకుండా ఉండాలంటే

ముందు మానసికంగా సిద్ధంగా ఉండాలి. చిత్తం ఆ పరమ శివుడిమీద పెడితే అస్సలు ఆకలే అనిపించదని భక్తులు చెబుతున్న మాట. భక్తితో, శివనామస్మరణతో రోజంతా గడపాలి. ఒకవేళ శారీరకంగా బాగా నీరసం అనిపిస్తే జాగ్రత్త పడాలి.

### ఉపవాసం తర్వాత

మొదట పండ్లు, నానబెట్టిన గింజలు లేదా గోరువెచ్చని నిమ్మకాయ నీరు వంటివి తీసుకోవాలి. ఉపవాసం ఉన్న వ్యక్తి పండ్లు మాత్రమే తినాలి. ఈ రోజున, అరటిపండ్లు, ఆపిల్స్, బొప్పాయి, కొబ్బరి, దానిమ్మ మొదలైన పండ్లను తీసుకోవచ్చు.ఆహారంలో ఫైబర్, ప్రొటీన్‌లు ఎక్కువగా ఉండి, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్ తీసుకుంటే మంచిది.

# బీపీ వంశపారపర్యంగా వస్తుందా..?

ఇంగ్లిష్‌లో బీపీ అని సంక్షిప్తంగా చెప్పే ఓ ఆరోగ్య సమస్య అసలు రూపం బ్లడ్ ప్రెషర్. కానీ నిజానికి దీన్ని హైబీపీగా చ్వాలి. అంటే ఉండాల్సిన దానికంటే ఎక్కువ ఒత్తిడితో రక్తం ప్రవహించడమని అర్థం. తెలుగులో దీన్నే రక్తపోటు అంటారు. దీని నార్మల్ విలువ 140/90. ఉండాల్సిన విలువకంటే ఎక్కువ ఒత్తిడితోరక్తం ప్రవహిస్తే అది ఎన్నో ఆరోగ్య సమస్యలకు తావిస్తుంది. ఒకప్పుడు కాస్త పెద్ద వయసు వచ్చాకే బీపీ, డయాబెటిస్ కనిపించేవి. కానీ ఇప్పుడు మన దేశంలో అప్పుడే తమ కౌమార దశ దాటి అప్పుడప్పుడే యువకులు/యువతులుగా మారుతున్న వారిలోనూ హైబీపీ కనిపిస్తోంది. ఎన్నో అనర్థాలకు కారణమయ్యే ఈ హైబీపీ సమస్య గురించి విపులంగా తెలుసుకోవడం కోసమే ఈ కథనం. బీపీ కారణంగా పక్షవాతం, గుండెపోటు, మూత్రపిండాలు దెబ్బతినడం, కంటి చూపు కోల్పోవడం లాంటి అనర్థాలతోనూ, అలాగే కిడ్నీల వంటి ఎండ్ ఆర్గాన్స్ వైఫల్యంతో ఏటా ఎంతో మంది మరణిస్తున్నారు. ఇది ఉన్న విషయమే బయటకు తెలియకపోవడం, అది దెబ్బతీసే అవయవాలైన కిడ్నీ వంటివి పూర్తిగా చెడిపోయేవరకు వాటి లక్షణాలేమీ బయటకు కనిపించకపోవడంతో ఇది నిశ్శబ్దంగా అనర్థాలను తెచ్చిపెట్టి, కొన్నిసార్లు మరణాలకు కారణమవుతుంటుంది. అందుకే దీన్ని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. హైబీపీ తెచ్చిపెట్టే సమస్యలేమిటి, ఎలా ఉంటాయి, వాటిని అధిగమించడం ఎలా వంటి అనేక విషయాలను తెలుసుకుందాం.

### హై–బీపీ అంటే ఏమిటి?

కొంతమంది తాము అతిగా ఉద్రేకపడ్డా లేదా బాగా కోపం ఫీలయినప్పుడు తమకు బీపీ పెరిగిందంటుంటారు. అలాగే మరికొందరు తమకు బాగా తలనొప్పిగా ఉండటం, చెమటలు పడుతుండటం, నర్వస్‌గా ఉండటం, నిద్రపట్టకపోవడం, బాగా ఉద్వేగంగా/ఉద్రిక్తంగా ఫీలయినప్పుడు ఆ టైమ్‌లో బీపీ పెరిగిందని చెబుతుంటారు. అయితే అలా జరిగినప్పుడు బీపీ పెరిగి ఉండవచ్చు. కానీ కొందరిలో బీపీ పెరిగాక అది అలాగే కంటిన్యూవస్‌గా ఉండటాన్నే హైబీపీగా చెప్పవచ్చు. ఇక కొంతమందిలో తాము హాస్పిటల్‌కు వెళ్లగానే, అక్కడి డాక్టర్లను చూడగానే బీపీ పెరుగుతుంది. ఇంటిదగ్గర రీడింగ్ తీసినప్పుడు నార్మల్‌గా ఉంటుంది. ఇలా తెల్లకోట్లలో ఉండే డాక్టర్లను చూసినప్పుడు రక్తపోటు పెరగడాన్ని 'వైట్ కోట్ సిండ్రోమ్' అంటారు.


ఇలాంటి సందర్భాల్లో బీపీ పెరగడం, అలాగే తమలో భావోద్వేగాలు చెలరేగినప్పుడు రక్తపోటు కొంతమేరకు పెరగడం జరగవచ్చు. అయితే ఇలాంటి సందర్భాల్లో బీపీ పెరిగినప్పటికీ దాన్ని హైబీపీగా పరిగణించడం జరగదు. అయితే ఓ వ్యక్తిలో అనేక పర్యాయాలు రీడింగ్ తీశాక కూడా... రక్తపోటు (సిస్టోల్ / డయాస్టోల్) విలువలు 140/90 అనే కొలతకు మించి ఉంటే అప్పుడు మాత్రమే హైబీపీగా పరిగణిస్తారు.

### హైబీపీ ఎన్ని రకాలు...

హైబీపీని రెండు రకాలుగా చెప్పవచ్చు. మొదటిది ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్. అంటే ఇది మామూలుగా వచ్చే బీపీ అనుకోవచ్చు. ఇతరత్రా ఎలాంటి కారణం లేకుండా వచ్చే బీపీ ఇది. ఇది చాలా సాధారణంగా కనిపించే హైపర్‌టెన్షన్. ఇక రెండోదాన్ని సెకండరీ హైపర్‌టెన్షన్‌గా చెప్పవచ్చు. ఇది శరీరంలో ఏదో ఇతరత్రా కారణాల వల్ల వస్తుంది. అంటే బాధితులకు ఒంట్లో థైరాయిడ్ సమస్య ఉండటం వల్లనో, లేదా మూత్రపిండాల వ్యాధి వంటి ఇతర సమస్యల కారణంగా రక్తోటు పెరిగిపోవడం జరుగుతుంది. అందుకే ఒంట్లో బీపీ ఎక్కువగా కనిపిస్తున్నప్పుడు థైరాయిడ్, కిడ్నీ వంటి ఇతరత్రా సమస్యలేమైనా ఉన్నాయా అంటూ చెక్ చేయించుకుని, వాటికి మందులు వాడాలి. ఈ సెకండరీ కారణాలు చక్కబడితే అప్పుడు బీపీ తగ్గుతుంది. కానీ మొదటిదైన ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్ అలా కాదు. ఆ సమస్యకు డాక్టర్ల సూచన మేరకు బీపీని నియంత్రణలో ఉంచే మాత్రలు వాడటం అవసరం.

### చిన్నపిల్లల్లోనూ హైబీపీ ఉండవచ్చా?

చిన్నపిల్లల్లో లేదా అప్పుడప్పుడే యుక్తవయసుకు వస్తున్న యువకుల్లో హైబీపీ ఉండకోవచ్చని చాలామంది అనుకుంటుంటారు. కానీ వాళ్లలోనూ కొందరికి హైబీపీ (హైపర్‌టెన్షన్) ఉండే అవకాశం ఉంది. ఇటీవల చాలా చిన్నపిల్లలు.. అంటే 3 నుంచి 12 ఏళ్ల మధ్య వయసు వాళ్లలోనూ, కౌమారం (టీనేజ్)లో ఉన్న పిల్లలు... అంటే 13 నుంచి 19 ఏళ్ల మధ్యవారిలోనూ హైబీపీ కనిపిస్తోంది. అయితే చిన్నపిల్లల్లో హైబీపీ నిర్ధారణకు దాన్ని చాలా జాగ్రత్త (మెటిక్యులస్)గా కొలవాలి. పిల్లల్లో బీపీని తెలిపే చార్ట్‌ను 'సెంటైల్ చార్ట్' అంటారు.



# అందాన్ని పెంచే 'వెదురు'!



సాధారణంగా వెదురును నిర్మాణ వస్తువుగానే పరిగణిస్తుంటాం.. కానీ ఇది చక్కటి సౌందర్య సాధనంగానూ పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు వివిధ రకాల సౌందర్య సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయంటున్నారు.సాధారణంగా వెదురును నిర్మాణ వస్తువుగానే పరిగణిస్తుంటాం.. కానీ ఇది చక్కటి సౌందర్య సాధనంగానూ పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు వివిధ రకాల సౌందర్య సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయంటున్నారు. వెదురుతో ఇన్ని ప్రయోజనాలున్నాయి కాబట్టే కొరియన్లు తమ సౌందర్య పరిరక్షణలో భాగంగా దీన్ని ఎక్కువగా వాడుతుంటారట! మరి, అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడంలో వెదురు ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం రండి..

**అందానికి.. జుట్టు ఆరోగ్యానికి..!**

వెదురులో సిలికా, కొలాజెన్ స్థాయులు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మానికి తేమనందించి మృదువుగా మార్చుతాయి. వృద్ధాప్య ఛాయల్ని దూరం చేసి నవయవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అలాగే సిలికా చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి చర్మం ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తుంది. మొటిమల కారణంగా చర్మం బయటి పొర దెబ్బతింటుంది. తద్వారా వాతావరణంలోని బ్యాక్టీరియా, ఇతర కాలుష్య కారకాలు చర్మంపై దాడి చేస్తాయి. ఇలా జరగకూడదంటే వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన సౌందర్య సాధనాల్ని ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా మొటిమల సమస్యకు కూడా చెక్ పెట్టచ్చంటున్నారు.డీటాక్సిఫై ఏజెంట్‌గా వెదురుకు పేరుంది. కాబట్టి దీంతో తయారుచేసిన సౌందర్య ఉత్పత్తులు/సాధనాల్ని తరచూ ఉపయోగించడం వల్ల చర్మంలోని మలినాలు, విష పదార్థాలు తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. వెదురు ఎక్స్‌ట్రాక్ట్స్‌లో ఉండే అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్లు.. సూర్యరశ్మిలో ఉన్న అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా రక్షణ కల్పిస్తాయి. ఫ్రీరాడికల్స్ చర్మ కణాల్ని దెబ్బతీస్తాయి. తద్వారా ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడే ప్రమాదముంది. అదే వెదురుతో తయారుచేసిన ఉత్పత్తుల్ని తరచూ వాడితే ఫలితం ఉంటుంది. వీటి వల్ల చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలుంటాయి. ఇవి అలర్జీలు, రాషెస్ వంటి చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సహకరిస్తాయి. అందుకే వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన క్లెన్సర్లు, బాడీవాష్‌లను చర్మానికి ఉపయోగించడం మేలంటున్నారు నిపుణులు. వెదురులోని సిలికా చర్మ సౌందర్యానికే కాదు.. జుట్టు ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్లకు పోషణను అందించడంతో పాటు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. ఫలితంగా జుట్టు ఒత్తుగా, ప్రకాశవంతంగా పెరిగేందుకు దోహదం చేస్తుంది. గోళ్లు పొడవుగా పెంచుకోవడానికి ఇష్టపడుతుంటారు కొందరు. అయితే సరైన పోషణ అందక అవి పదే పదే విరిగిపోతుంటాయి. అలా జరగకూడదంటే వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన గోళ్ల సంరక్షణ ఉత్పత్తుల్ని వాడడం మంచిదంటున్నారు నిపుణులు. ఇందులోని సిలికా గోళ్లకు కావాల్సిన పోషణను అందించడంతో పాటు రక్తప్రసరణనూ మెరుగుపరుస్తుంది.

**ఎలా వాడాలి?**

చర్మ సంరక్షణ, కేశ సౌందర్యం, గోళ్ల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే వెదురు ప్రస్తుతం మా ర్కెట్లో.. సీరమ్, షీట్ మాస్కులు, ఫేస్ మిస్ట్, మాయిశ్చరైజర్లు, క్లెన్సర్ల రూపంలో అందుబాటులో ఉం ది. అలాగే వెదురు ఎక్స్‌ట్రాక్ట్ పరిమాణం ఎక్కువగా ఉన్న కొరియన్ బ్యూటీ ఉత్ప త్తుల్ని నిపుణుల సలహా మేరకు వాడచ్చు. ఇక జుట్టు విషయానికొస్తే.. వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన షాంపూలు, కండిషనర్లు సైతం లభిస్తున్నాయి. అలాగే గోళ్ల ఆరోగ్యాన్ని పెంచే క్రీమ్స్, వెదురుతో తయారుచేసిన మానిక్యూర్ స్టిక్స్ కూడా మార్కెట్లో దొర కుతున్నాయి. అయితే ఎంచుకునే ముందు నిపుణుల సలహా తీసుకోవడం, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మాత్రం మర్చిపోవద్దు.

# మీ పిల్లలు పళ్లు తోమట్లేదా?

చిన్నారులు పళ్లు తోమడానికి మారాం చేస్తారు. తిన్న తర్వాతా శుభ్రం చేసుకోరు. దీంతో అవి ఇట్టే గారపట్టిపోతాయి. రంగూ మారతాయి. ఇలాంటప్పుడు పేస్టుతో కాకుండా ఈ సహజ పదార్థాలతో క్లీన్‌చేసే ప్రయత్నం చేయండి.

చిన్నారులు పళ్లు తోమడానికి మారాం చేస్తారు. తిన్న తర్వాతా శుభ్రం చేసుకోరు. దీంతో అవి ఇట్టే గారపట్టిపోతాయి. రంగూ మారతాయి. ఇలాంటప్పుడు పేస్టుతో కాకుండా ఈ సహజ పదార్థాలతో క్లీన్‌చేసే ప్రయత్నం చేయండి. వాళ్లూ ఉత్సాహంగా చేసేస్తారు.

స్ట్రాబెర్రీలు: ఈ పండ్లలో మాలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది పళ్లను సహజంగా శుభ్రం చేసి, మెరిసేలా చేస్తుంది. వీటిని కనీసం వారంలో రెండు సార్లయినా తినేలా చూడండి. బోలెడంత సి విటమిన్‌తోపాటు ఇతర పోషకాలూ అందుతాయి.

యాపిల్: రోజుకో యాపిల్ తింటే... డాక్టర్ అవసరం ఉండదు అన్న సామెత వినే ఉంటాం. శరీరానికి పోషకాలు అందడమే కాదు... ఈ పండు ముక్కలు నమిలి తినడంవల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. వీటిలో ఉండే సహజ ఆమ్లాలు దంతాలపై పేరుకుపోయిన గారను తొలగిస్తాయి.

వంట సోడా: అన్నం తిన్న తర్వాత వేలిపై కాస్త బేకింగ్ సోడా వేసి రుద్దుకోమనండి. రంగు మారిన పళ్లు తెల్లగా మిలమిలలాడతాయి.

ఉప్పు నీళ్లు: ఆహారం తీసుకున్నాక సరిగ్గా నోరు పుక్కిలించకపోతే... ఆహార వ్యర్థాలు పళ్లల్లో ఇరుక్కుపోతాయి. దాంతో క్రిములు చేరతాయి. ఇలాకాకుండా ఉండాలన్నా, చిగుళ్లు బలంగా మారాలన్నా... కాసిని ఉప్పు నీళ్లు నోట్లో పోసి పుక్కిలించి ఊసేయమనండి చాలు.





# వీటిని తినే ముందు నానబెట్టాలి

ఒక్కో పదార్థాన్ని వండుకొని తినే పద్ధతి ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో డ్రైఫ్రూట్స్, గింజలు.. వంటి కొన్ని పదార్థాల్ని నేరుగా తినేస్తుంటాం. అయితే వీటిని పచ్చిగా కంటే నానబెడితే ఈ పదార్థాల్లోని పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు.ఒక్కో పదార్థాన్ని వండుకొని తినే పద్ధతి ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో డ్రైఫ్రూట్స్, గింజలు.. వంటి కొన్ని పదార్థాల్ని నేరుగా తినేస్తుంటాం. అయితే వీటిని పచ్చిగా కంటే నానబెడితే ఈ పదార్థాల్లోని పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలు శరీరానికి అంది.. సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని చెబుతున్నారు. మరి, ఏయే పదార్థాల్ని తినే ముందు నానబెట్టడం మంచిదో తెలుసుకుందామా? చాలామంది కిస్‌మిస్‌లు నేరుగా తినేస్తుంటారు. కానీ వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టుకొని తీసుకోవడం మరీ మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిలో ఉండే ఐరన్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్ల స్థాయులు నానబెట్టడం వల్ల రెట్టింపవుతాయట! వీటిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలు శరీరానికి అందడంతో పాటు.. జీర్ణశక్తీ పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే ఈ నానబెట్టిన కిస్‌మిస్‌లను నేరుగా తినచ్చు.. లేదంటే సెరల్స్, సలాడ్స్‌లోనూ భాగం చేసుకోవచ్చు.సబ్జా గింజల్ని నానబెట్టుకొనే తీసుకుంటుంటారు చాలామంది. దీనివల్ల వీటిలో అధికంగా ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, ప్రొటీన్.. వంటి పోషకాల స్థాయులు పెరుగుతాయట! ఇవి అరుగుదలను ప్రేరేపించడంతో పాటు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. అలాగే కడుపు నిండుగా ఉండేలా చేసి బరువు తగ్గడంలోనూ సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజల్ని రాత్రంతా నీటిలో నానబెట్టడం వల్ల మ్యుసిలేజ్ అనే జెల్ తరహా పదార్థం విడుదలవుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే ఇందులో ఉండే లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్.. వంటి పోషకాల స్థాయులు పెరుగుతాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పుల్ని నేరుగా కంటే నానబెట్టుకొని తినడం వల్ల అధిక ఆరోగ్య ప్రయోజనాల్ని పొందచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిని నానబెట్టడం వల్ల ఫైటికామ్లం అనే ఎంజైమ్ విడుదలవుతుంది. ఇది శరీరానికి పోషకాల్ని గ్రహించే శక్తినిస్తుంది. కాబట్టి రోజూ గుప్పెడు నానబెట్టిన బాదంపప్పుల్ని పొట్టు తొలగించుకొని తీసుకోవడం, స్మూతీలు-స్నాక్స్‌లో భాగం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. మెగ్నీషియం, జింక్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే గుమ్మడి గింజల్ని రాత్రంతా నీటిలో నానబెట్టడం వల్ల.. ఇందులోని ఫైటికామ్లం విచ్ఛిత్తి చెందుతుంది. ఇది శరీరంలోకి చేరి ఆహారంలోని పోషకాల్ని సులభంగా గ్రహించే శక్తిని శరీరానికిస్తుంది. గుమ్మడి గింజల్ని నానబెట్టడం వల్ల వాటి రుచి కూడా పెరుగుతుందట! వాల్‌నట్స్‌ని నీటిలో నానబెట్టడం వల్ల త్వరగా జీర్ణమై.. పోషకాల్ని గ్రహించే శక్తిని శరీరానికి అందిస్తాయి. అలాగే ఈ నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తోడ్పడతాయని ఓ అధ్యయనంలో తేలింది.

క్వినోవాను నానబెట్టుకొని వండుకుంటే అది త్వరగా ఉడుకుతుంది. అంతేకాదు.. ఇందులోని ఫైబర్ రెట్టింపై.. జీర్ణశక్తిని పెంచుతుంది. వండే ముందు ఓట్స్‌ని ఓ గంట పాటు నానబెట్టడం వల్ల వాటిలోని పిండి పదార్థాలు విచ్ఛిన్నమవుతాయి. అలాగే అందులోని ఫైటికామ్లం స్థాయులు కూడా తగ్గి.. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. అంతేకాదు.. వీటి రుచి కూడా పెరుగుతుందట!

వండే ముందు పప్పుల్ని నానబెట్టడం వల్ల వాటిలోని సంక్లిష్ట చక్కెరలు విచ్ఛిన్నమవుతాయి. తద్వారా పప్పులు త్వరగా జీర్ణమవుతాయి. అలాగే వండే సమయం కూడా ఆదా అవుతుంది.

**ఎంతసేపు నానబెట్టాలి?**

నట్స్, గింజల్ని నానబెట్టడం సరే.. కానీ వేటిని ఎంతసేపు నానబెట్టాలి? అన్న సందేహం చాలామందిలో ఉంటుంది. ఈ క్రమంలో నట్స్, గింజల్ని 6-8 గంటల పాటు నానబెట్టాలంటున్నారు నిపుణులు. అదే పప్పుల విషయానికొస్తే 8-12 గంటలు నానబెట్టడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు. ఇక నానబెట్టేటప్పుడు ఆ నీటిలో చిటికెడు ఉప్పు వేస్తే వాటి రుచి పెరుగుతుందట! అయితే వండేటప్పుడు మాత్రం నానబెట్టిన నీటిని వంపేసి.. ఒకట్రెండు సార్లు వాటిని కడిగి వండుకోవడం మంచిది.



# పిల్లలు ఎత్తు పెరగడం లేదా?

**'పిల్లలు ఎత్తు పెరగాలి.. ఎత్తుకు తగ్గ బరువుండాలి..' అని తల్లిదండ్రులు కోరుకోవడం సహజం. అయితే కొంతమంది చిన్నారుల్లో పెరుగుదల మందకొడిగా సాగడం, ఒక వయసొచ్చాక ఆగిపోవడం వల్ల సరైన ఎత్తు పెరగక పొట్టిగా కనిపిస్తుంటారు. తల్లిదండ్రుల జీన్స్ ఒక్కటే దీనికి కారణం అనుకుంటే పొరపాటే! ఎందుకంటే పోషకాహార లోపం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, వారుండే వాతావరణం..**

వంటివీ చిన్నారుల ఎత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు ఎత్తు పెరగడానికి కొన్ని వ్యాయామాలు దోహదం చేస్తాయంటున్నారు. మరి, ఏంటా వర్కవుట్లు?

**స్ట్రెచింగ్ వ్యాయామాలు..**

స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడానికి సులభంగా ఉండడంతో పాటు, పిల్లల ఎత్తు పెంచడంలో ఎంతో ప్రభావవంతంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో నిటారుగా నిల్చొని కిందికి వంగుతూ కాలి వేళ్లను అందుకోవడం, కూర్చొని కాళ్లు ముందుకు చాపి చేతి వేళ్లతో కాళ్లను అందుకోవడం, శరీర పైభాగాన్ని ఇరువైపులా వంచుతూ చేసే వ్యాయామాలు.. ఇలాంటి వర్కవుట్లు వెన్నెముకకు ఫ్లెక్సిబులిటీని అందిస్తాయి. అది సులభంగా సాగేలా చేస్తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం సులువవుతుందంటున్నారు నిపుణులు.

**వేలాడితే మంచిదే!**

పిల్లలు ఎత్తు పెరగడానికి చాలామంది నిపుణులు సూచించే వ్యాయామాలివి. బార్ హ్యాంగింగ్స్, హ్యాంగింగ్ రాడ్, పులప్స్, చిన్-అప్స్.. వంటి ఎక్సర్‌సైజెస్ వెన్నెముకను సులభంగా సాగేలా చేస్తాయి. తద్వారా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగచ్చు. అలాగే ఈ వ్యాయామాలు వెన్ను, భుజాల కండరాలకు దృఢత్వాన్ని అందించి ఫిట్‌గా మార్చుతాయి.

**యోగాసనాలతో..!**

కొన్ని రకాల యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాదు.. పిల్లలు ఎత్తు పెరగడానికీ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరమంతటికీ చక్కటి వ్యాయామం అందుతుంది. అలాగే భుజాలు, వీపు, కాళ్లలోని కండరాలను బలంగా మార్చి సులభంగా సాగేలా చేస్తాయి. ఇక చక్రాసనం వల్ల భుజాలు, పాదాలపై ఒత్తిడి పడుతుంది. తద్వారా అక్కడి కండరాలు దృఢమవడంతో పాటు సాగుతాయి. ఫలితంగా ఎత్తు పెరిగే ప్రక్రియ వేగవంతమవుతుంది.

**స్కిప్పింగ్-స్విమ్మింగ్**

స్కిప్పింగ్ ఆడడమంటే ఆడపిల్లలకు భలే సరదా. ఎంతో సరదాగా చేసే ఈ వ్యాయామం వారి శరీరానికి దృఢత్వాన్ని అందించడమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. అలాగే ఈ వర్కవుట్‌లో భాగంగా ఎగిరి దూకే క్రమంలో వెన్నెముక, భుజాలు, కాళ్లలోని కండరాలు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి.. సులభంగా సాగేలా తయారవుతాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం ఈజీ అవుతుంది. ఇక ఈత కొట్టే క్రమంలో కూడా శరీరాన్ని ముందుకు సాగదీస్తాం. తద్వారా వెన్నెముకకు చక్కటి వ్యాయామం అందుతుంది. ఇది కూడా ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.


**ఇవి కూడా!**

మన శరీరంలో  అనే పెరుగుదలను ప్రేరేపించే హార్మోన్ ఉంటుంది. ఇది పిల్లల్లో నిద్రపోయినప్పుడు మాత్రమే విడుదలవుతుందట! అందుకే చిన్నారులు ఎంత సుఖంగా నిద్రపోతే అంతగా ఎత్తు పెరుగుతారంటారు.

విటమిన్ 'డి' సైతం చిన్నారులు ఎత్తు పెరిగేందుకు ప్రేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ఇది కండరాలు, ఎముకల సామర్థ్యం పెరిగేలా చేసి.. పరోక్షంగా ఎత్తు పెరగడానికి సహకరిస్తుంది. ఇందుకోసం రోజూ కాసేపు చిన్నారుల్ని ఎండలో ఆడుకునేలా ప్రోత్సహించడం.. చేపలు, పుట్టగొడుగులు, గుడ్లు.. వంటి విటమిన్ 'డి' అధికంగా లభించే ఆహార పదార్థాలు వారి డైట్‌లో భాగం చేయడం మంచిది.

పిల్లలకు అందించే ఆహారంలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఇలా అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం సీజనల్ పండ్లు, అన్ని రకాల కాయగూరలు-దుంపలు, ఆకుకూరలు.. వంటివన్నీ వారి ఆహారంలో చేర్చాలి. ఇవే వారిని బలంగా, ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తాయి.

అయితే పిల్లలు ఎత్తు పెరిగేందుకు దోహదం చేసే ఈ వ్యాయామాలన్నీ వారికి చిన్నతనం నుంచే అలవాటు చేయడం మరీ మంచిది. ఒకవేళ ఇప్పుడిప్పుడే కొత్తగా నేర్చుకుంటోన్న వారైతే.. నిపుణుల పర్యవేక్షణలో సాధన చేయించడం వల్ల వాటిని సరైన రీతిలో చేయగలుగుతారు. సత్వర ఫలితాలు పొందగలుగుతారు. అలాగే వారితో చేయించే వ్యాయామాలు, వారికి అందించే పోషకాహారం విషయంలో ఏవైనా సందేహాలుంటే నిపుణుల్ని అడిగి నివృత్తి చేసుకోవడం మాత్రం మర్చిపోవద్దు.



## శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల లో ఘనంగా మ్యూజికల్ ఎక్ససీ వేడుక

చౌటుప్పల్ ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్)
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో మ్యూజికల్ ఎక్ససీ ( గెట్ టూ గెదర్) కార్యక్రమాన్ని




విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా విద్యా సంస్థల చైర్మన్ బండారు మయూరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి , ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు, అధ్యాపకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకను ఉద్దేశించి చైర్మన్, బండారు మయూరి రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులంతా క్రమశిక్షణ తో మెలగాలని, చదువుల్లో బాగా రాణించాలని, ఉన్నతమైన చదువులు అభ్యసించాలని, ఆటల్లో, పాటల్లో ముందు ఉండాలని, తల్లితండ్రులకు, గురువులకు పేరు తేవాలని, చెడు మార్గల్లో యువత వెళ్ళరాదని, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని, భావి తరాలకు అందించాలని తెలియజేసారు. తదనంతరం విద్యార్థులందరు నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, క్యాట్ వాక్ లతో అలరించారు. కబడ్డీ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ బండారు మయూరి రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ మ్యూజికల్ ఎక్ససీ వేడుక కార్యక్రమం లో శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మెన్ ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ దయాకర్, స్కూల్ ప్రిన్సిపాల్ కోడెల ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బీసీలకు మద్దతు ప్రకటించాలి

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 25 (సాక్ష్యం న్యూస్):
తెలంగాణలో జరుగుచున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీలకతీతంగా బీసీ నిలబడ్డచోట టిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు అనుకూలమని బీసీల అభివృద్ధికి పాటుపడదామని పదేపదే చెప్పుకునే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు




కేటీఆర్ ,హరీష్ రావు ,కవిత గార్లు వారి మాటపై నిలబడి బీసీలు పోటీ చేసిన చోట్ల పార్టీలకతీతంగా మద్దతు ప్రకటించాలని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో లేని పార్టీలు అన్నీ కూడా బీసీలకు సపోర్ట్ చేస్తూ పిలుపునియ్యాలన్నారు. రెడ్లకు ఓటు వేయండని ప్రచారం చేసే ఏ పార్టీ నాయకులైన ,వారు బీసీ నాయకుడు ఎవ్వరైనా బీసీ ద్రోహిగానే గుర్తిస్తామన్నారు ఇంత జరుగుచున్న ఇంకా రెడ్లకు వెలమలకు ఓట్లు వేయండని చెప్పటం నీచాతి నీచమైనటువంటి చర్యగా బీసీ సమాజం పరిగణిస్తుంది అన్నారు ఏ పార్టీ తరపున నిలబడిన బీసీకి మాత్రమే ఓటు వేయించాలని లేకపోతే వారిని బీసీ ద్రోహులు గానే సమాజం గుర్తిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణ రాజు రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ విసిజేసి మిర్యాలగూడ కన్వీనర్ కోల సైదులు జిల్లా నాయకులు శ్రీరాములు చారి తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ డీసీఎంఎస్ సొసైటీ భవన్ ముందు ఉద్యోగి నిరసన

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ ఎస్ఆర్ఆర్ తోట వరంగల్ డీసీఎంఎస్ ఓరుగల్లు మార్కెటింగ్ సహకార సంఘం సొసైటీ పాలకవర్గం వేధిస్తున్నారని సోమవారం ఉద్యోగి కమలుద్దీన్ సొసైటీ భవన్ ముందు నిరసనకు దిగాడు.



ఈసందర్భంగా కమలుద్దీన్ మాట్లాడుతూ వేతనం, పీఎఫ్ ఇవ్వకుండా సొసైటీ అధ్యక్షులు రామస్వామి నాయక్, బిజినెస్ మేనేజర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. సొసైటీ పనులే కాకుండా బిజినెస్ మేనేజర్ల వ్యక్తిగత పనులకు వాడుకున్నారని, ఉద్యోగుల పై దుర్భాషలు ఆడుతూ ఇబ్బందులకు గురిచేశారన్నారు. వారి ఒత్తిడి వల్లే ఉద్యోగం మానేశానని కానీ ఇప్పుడు సెటిల్మెంట్ చేయడం లేదని, సొసైటీ భవన నిర్మాణంలో 40 లక్షల అవినీతికి పాల్పడ్డారని కమలుద్దీన్ విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులకు జీతాలు పెంచకుండా తీవ్రక్షోభకు గురి చేస్తున్నారని సొసైటీ భవనం ముందు నిరసన తెలపడం చర్చనీయాంశమైంది.

# ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి
ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్)
ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు.
09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు



అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు.
ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా 51 వ వార్షికోత్సవం

### నేడు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.

చౌటుప్పల్ ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్)
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు – సంధ్య దంపతులు మాజీ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్కు లో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ





మహాశివరాత్రి సందర్భంగా 51 వ వార్షికోత్సవంలో భాగంగా ఉప్పల కృష్ణ – కుసుమ దంపతులు మంగళవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, ఉత్సాహ విగ్రహాలకు అభిషేకం, రుద్ర హెూమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్– లత దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హెూమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల కృష్ణ – కుసుమ దంపతులు మాట్లాడుతూ.. బుధవారం

వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో బొబ్బిళ్ళ మురళి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ, ఉడుగు మల్లేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, కామిశెట్టి భాస్కర్, మోగుదాల రమేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, దాచపల్లి కృష్ణ, బడుగు మాణిక్యం, కొసనం రాంరెడ్డి, ఉడుగు రమేష్, బాల్యం వెంకటాచలపతి, కాసుల వెంకటేశం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం పై ప్రయాగరాజ్ దర్శనం

సాక్ష్యం న్యూస్ ఆర్మూర్ :
ఆర్మూర్ పట్టణానికి చెందిన లోచర్ సంతోష్ తన సొంత ద్విచక్ర వాహనంపై ప్రయోగరాజును సందర్శించి, తిరిగి నాలుగు రోజుల్లో గమ్యస్థానానికి చేరుకొని అందర్నీ అబ్బురపరిచారు. వివరాల్లోకెళ్తే నిజాంబాద్ పట్టణంలో నివాసముంటున్న సంతోష్ తన సొంత ద్విచక్ర వాహనమైన సిడి 100 మోపెడ్ పై ఈనెల 18న ఉదయం బయలుదేరి సుమారు 14 గంటల సమయంలో చేరుకున్నట్లు




ఆయన తెలిపారు. అనంతరం అక్కడ పుణ్య నదులలో స్నానం ఆచరించి, అక్కడినుండి గంగాజలాన్ని తీసుకొని తిరిగి ప్రయాణమై ఈనెల 23వ తేదీన ఆర్మూర్ చేరుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాగరాజు నుండి తన వెంట తెచ్చిన పుణ్య నదుల గంగాజలాలతో ఆర్మూర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలోని దేవాలయాలలో అభిషేక నిమిత్తం గంగా జలాన్ని పురోహితులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖ నవసిద్ధుల పుట్టపై కొలువై ఉన్న పరమేశ్వరునికి గంగాజలంతో అభిషేకం చేయించినట్లు ఆయన తెలిపారు. తన దృఢ సంకల్పానికి భగవంతుడి ఆశీస్సులు తోడై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాను క్షేమంగా తిరిగి చేరుకున్నట్లు తెలిపారు. సుమారు వారం రోజుల ప్రయాణంలో ఒక్కసారి మాత్రమే తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం పంచర్ కి గురైంది తప్ప ఇలాంటి ఇబ్బందులు కలగలేవని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దృఢ సంకల్పం ఉంటే ఎంత దూరానైనా సునాయాసంగా చేరవచ్చునని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతోమంది యువకులు త్యాగరాజుకు ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తున్నప్పటికీ తాను మాత్రం తన పాత ద్విచక్ర వాహనంపై అంత దూరం ప్రయాణించి తిరిగి సుఖంగా తన గమ్యస్థానాన్ని చేరుకోవడం తన జీవితంలో మరుపురాని సన్నివేశమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# క్రమశిక్షణ.. ఏకాగ్రతతోనే ఉన్నత శిఖరాలు

### – ధర్మ జాగరణ షా సంయోజక్ జనరల్ సెక్రెటరీ లక్ష్మీ కాంత్ రెడ్డి
### సమాజంలో ఉత్తమునిలా ఎదగాలి: ఎంఈవో గురవారావు,
### చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఘనంగా గ్రీన్ గ్రోవ్ 11వ వార్షికోత్సవ వేడుకలు

చౌటుప్పల్ ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్)
పట్టుదల.. క్రమశిక్షణ.. ఏకాగ్రతలతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని ధర్మ




జాగరణ షా సంయోజక్ జనరల్ సెక్రెటరీ లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో గ్రీన్ గ్రోవ్ పాఠశాల11వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ధర్మ జాగరణ షా సంయోజక్ జనరల్ సెక్రెటరీ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఎంఈవో గురవారావు, సినీ సీరియల్ కళాకారిని రాగిణి, సినీ ఆర్టిస్ట్ వేణు శ్రవణ్, ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ సలహాదారులు బండి అనిల్ రెడ్డి లు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఉన్నతంగా ఆలోచించాలని సూచించారు. పట్టుదల, క్రమశిక్షణతో పాటు సమయ పాలనతో కూడిన విద్య అవసరమన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమాజంలో పిల్లల నడవడికలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఇప్పుడు సమయాన్ని వృధా చేస్తే భవిష్యత్తులో బాధపడాల్సి వస్తుందన్నారు.

**సమాజంలో ఉత్తమునిలా ఎదగాలి - మండల విద్యాధికారి గురవారావు**

డిగ్రీ వస్తే సమాజం విద్యావంతుడనిగా గుర్తిస్తుందని, సంస్కారవంతునిగా మెలిగితేనే సమాజంలో ఉత్తముడిగా ఎదుగుతావని మండల విద్యాధికారి గురవారావు అన్నారు. కార్యాచరణ, ప్రణాళికతోనే నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. నీకు ఇష్టమైన లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు.




అనంతరం చిన్నారులు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలకు తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ రెడ్డి, డైరెక్టర్ ఎస్ లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం
ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో అశోక్ కుమార్ శెట్కార్




కాంప్లెక్స్ లో ఈరోజు బిగ్ టీవీ మరియు నేత్రం ఐ మహాన్వి కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు హాస్పిటల్ యాజమాన్యం బృందం,వైద్యులు,మరియు వారి సిబ్బందులు మరియు తహేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, హన్మ%శీ%డ్లు మాజీ కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సర్రోత్తమ రెడ్డిని గెలిపించాలి: తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 25 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి మొదటి ప్రాధాన్య ఓటుతో గెలిపించాలని మిర్యాలగూడ భాజపా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇన్చార్జి తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, సునీత రెడ్డిలుకోరారు .ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో పర్యటించారు. ఆ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు లెక్చరర్సును భారతీయ జనతా పార్టీ దేశం కోసం పాటుపడుతుందని వారి సేవలు గుర్తించి భాజపాకి చెందిన సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఓటు ను అభ్యర్థించారు . భాజపా గెలిపించడం వల్ల ఉపాధ్యాయల లెక్చరర్ల సమస్యలు సాధ్యమైన త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. 8000 మంది ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే ఇస్తామని అందుకోసం శాసనమండలిలో వాయిదా తీర్మానం, చర్చ పెడతామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీకి ఒక మారు అవకాశం ఇచ్చినట్లయితే మా పనితనాన్ని చూపించి ఉపాధ్యాయుల, లెక్చరర్స్ మనసును గెల్చుకుంటామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు సాధినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బంటుగిరి, దేశపోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మిర్చికి రూ25వేలు మద్ధతు ధర కల్పించాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**ఏనుమాముల మిర్చి యార్డును సందర్శించినహౌఆర్ ఎస్ నేతలు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : మిర్చికి క్వింటాకు కనీస మద్దతు ధర రూ. 25,000 కల్పించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు.వరంగల్ ఏనుమాముల మార్కెట్ లో మిర్చి యార్డును మంగళవారంహౌఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యేలుహౌప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే రైతులు బాధపడకుండా చూస్తాం అని గొప్పలు మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి కనీసం మద్దతు ధర ఇవ్వడంలో





విఫలమయ్యారని విమర్శించారు. రైతుల పట్ల మాటలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేతలలో కనుబడుట లేదన్నారు.రైతు బంధు రూ.15వేలు ఇస్తానని మ్యానిఫెస్టో లో పెట్టి రూ. 12వేలను ఈకాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని విమర్శించారు.భారత దేశం లోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ ఏనుమాముల మార్కెట్ఇక్కడికి సుదూర ప్రాంతాల నుండి ఎంతో విశ్వాసంతో క్రయ విక్రయాలు నిర్వహించేందుకు రైతులు తమ పంటలను తీసుకువస్తుంటారన్నారు.

మార్కెట్ లో ఎదుర్కొంటున్న రైతు సమస్యలు , మద్ధతు ధర విషయంలో ఇక్కడి మంత్రులు అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిజంగా రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చినట్టువంటి మాట ప్రకారం రూ.25,000లకు తక్కువ కాకుండ మిర్చి పంటకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. అదే విదంగా కేంద్ర ప్రభుత్వం ఎక్స్పోర్టర్స్ కి పది శాతం ఇన్సెంటివ్స్ ఇవ్వాలన్నారు.రైతులకు న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతుల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం.రైతుల కోసం పోరాటం చేయడానికైన సిద్ధం అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి,పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపునేని నరేందర్ రాష్ట్ర వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి,రాష్ట్ర రైతు ఋణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ హాస్టల్స్ నిర్వహణపై అధికారుల ప్రత్యేక దృష్టి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : కాకతీయ విశ్వవిద్యాలయం వసతి గృహాల నిర్వహణలోహౌ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి , ఇటీవల కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంలు వసతి గృహాల అధికారులతో చర్చించి చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా




రెండు రోజుల క్రితం వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేశారు. గత కొన్ని నెలల నుంచి వసతి గృహాల సంయుక్త సంచాలకులు (జేడీ) లేకపోవడంతో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఫలితంగా కొందరు విద్యార్థ చేస్తున్న అల్లర్లు వసతి గృహాల నిర్వహణపై చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలో వీసీ, రిజిస్ట్రార్లతో పాటు వసతి గృహాల సంచాలకులు డాక్టర్ ఎల్పీ రాజ్ కుమార్ జేడీల నియామకం చేపట్టారు. 19 వసతి గృహాలతోపాటు నాలుగు మెస్ లకు 23 మంది అధికారులను నియమించారు.వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేయడం కోసం, పర్యవేక్షణ కోసం ఇద్దరు రెగ్యులర్ అధ్యాపకులను అదనపు సంచాలకులుగా నియమించారు. భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ నరేందర్, మైక్రో బయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ ఈ. సుజాత అదనపు సంచాలకులుగా విధుల్లో చేరారు. వీరు నిర్వహణ బాధ్యతలతో పాటు సంచాలకులు, సంయుక్త సంచాలకులకు అనుసంధానంగా వ్యవహరిస్తారు.విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం, సౌకర్యాల గురించి ఆరా తీయడం, ఇబ్బందులు కలిగించే కొంతమంది విద్యార్థులపై నిఘా, నాన్ బోర్డర్లను గుర్తించడం తదితర అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిసింది.

## భర్త పుణ్యస్నానం కోసం భార్య విన్యాసం

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి25(సాక్ష్యం) :ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవోపేతంగా కొనసాగుతోన్న కుంభమేళా తుది దశకు చేరుకున్న వేళ..ఓ విచిత్ర ఘటన చోటు చేసుకుంది. నేటితో ముగియనున్న ఆధ్యాత్మిక వేడుకకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది తరలి వచ్చి పవిత్రస్నానాలు ఆచరిస్తున్నారు. కన్నుల పండువగా కొనసాగుతోన్న ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరుకాలేకపోయిన తమ వారి కోసం పలువురు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ చేస్తోన్న వినూత్న చర్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. ఇటీవల కొందరు తమ కుటుంబ సభ్యుల ఫొటోలను పవిత్ర సంగమంలో ముంచగా.. మరికొందరు తమవారి పేర్లను చెబుతూ పుణ్యస్నానాలు చేయిస్తున్నారు.

## ఏడుపాయల జాతర ఉత్సవాలకు...అదనంగా మరో 2 కోట్ల రూపాయలు

- ముఖ్యమంత్రి తో చర్చించి నిధులను విడుదల చేయించిన ఎమ్మెల్యే
- జాతర ఉత్సవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఉండద్దు
- 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం
- బిజేపి పార్టీ చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని మేధావులు తిప్పికొడుతున్నారు
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా ప్రతినిధి 25 ఫిబ్రవరి సాక్ష్యం: తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల



నిధులను తీసుకువచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గొన్న వివిధ సమావేశ కార్యక్రమంలో ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఉండేందుకు ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మరో 2 కోట్ల రూపాయలు అదనంగా నిధులను తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

### జాతర ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

రేపటి నుండి జరగనున్న ఏడుపాయల దుర్గభవాని దేవస్థానంలో జరగబోయే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్నాటక, మహారాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుంటా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. భక్తులు స్నానాలు చేసే స్నాన గట్టాల వద్ద ముందస్తు బందోబస్తుగా గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

### జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి

రేపటి నుండి జరగబోయే ఏడుపాయల జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని... జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి జిల్లా పోలీస్ యంత్రాంగానికి మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లతో పాటు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలపై సమీక్షించాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

- ఇచ్చిన మాట ప్రకారం 56 వేల ఉద్యోగాలు ఇచ్చాం..
- ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్..
- పెట్టుబడులకు స్వర్గధామంగా తెలంగాణ..
- ప్రైవేట్ రంగంలో మరింత పెరగనున్న ఉపాధి అవకాశాలు..
- మరొకసారి అండగా ఉండండి..
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి..
- ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్,నీలం మధు ముదిరాజ్..
- నర్సాపూర్ లో మీడియా సమావేశం..

మెదక్ జిల్లా ప్రతినిధి 25 సాక్ష్యం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అవుల రాజి రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మీడియా సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి తో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ పీసీ విష్ణునాథ్ మరియు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగలను భర్తీ చేశారని కొనియాడారు. దానికి తోడు తన నాయకత్వ పటిమతో తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ హాయంలో వచ్చిన రూ. రెండు లక్షల కోట్ల పెట్టుబడులతో వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. యువత కోసం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న





ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా నిలబడాలని కోరారు. ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రశ్నించే ప్రజా గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా గెలిపించాలి

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ఎంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు అలుగుబెల్లి నర్సిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పోరాడే ప్రజా గొంతుకను గెలిపించుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని ఎంసిపిఐ(యు) పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.తన పదవికాలంలోహౌఆరేళ్ల పాటుహౌరెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యాహౌరంగంలో పనిచేస్తున్న



సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5 శాతం పిఆర్సీ ఇస్తామంటె 30శాతం సాధించడంలో వారు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించేటట్లు చేసిన ఘనత వారిదే అన్నారు.పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికిహౌఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## పబ్బ మహేష్ గుప్తా జన్మదినం సందర్భంగా పీఎంజి యువసేన ఆధ్వర్యంలో కుంభమేళ పవిత్ర గంగా జలాలు పంపిణీ.!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట: శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదినం సందర్భంగా పబ్బ




మహేష్ గుప్తా యువసేన సభ్యులు కుంభమేళం నుంచి వాహనములలో తీసుకొచ్చిన పవిత్రగంగా జలాలను శివంపేట గ్రామ ప్రజలకు పంపిణీ చేస్తున్నామని పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా పి ఎం జి యువసేన సభ్యులు మాట్లాడుతూ శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దయవల్ల మరియు ఉమామహేశ్వర స్వామి దేవుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పి ఎం జి యువసేన సభ్యులు అన్నారు.




## విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి

**హన్మకొండ డిఐఈఓఆఫీస్ ముందు పిడిఎస్ యు ధర్నా**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ఫీజుల పేరిట వసూళ్ళకు పాల్పడుతూ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగాహౌ "అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్ల కు




పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని" డిమాండ్ చేస్తూహౌహన్మకొండలోని అశోక సెంటర్ లో గల జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి(డి.ఐ.ఈ ఓ) ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిహౌడిఐఈఓ ఏ.గోపాల్ కు అంజేశారు. ఈసందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా, రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ, పూర్తిస్థాయి ఫీజు చెల్లించట్లేదనే నెపంతో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శ్రీచైతన్య ,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే 100 రేట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఒక కాలేజీ పేరుమీద పర్మిషన్ తీసుకొని, ఎలాంటి పర్మిషన్ లేకుండానే అనేక బ్రాంచీలు ,సెక్షన్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థులను దోచుకుంటున్నా అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులు,ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, వంశీ, అజహార్, రాకేష్, కార్తీక్, రవి,అఖిల్, మణిదీప్, కళ్యాణ్, పృధ్వి, వీరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందిస్తాం

**నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) : పంటలు సాగుచేసిన రైతులకు సరిపడా యూరియా అందిస్తామని , యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు.వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని సొసైటీని రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపురం మండలం పాకాల ఆయకట్టు కింద అత్యధికంగా రబీ వరి పంట సాగైందన్నారు.రైతుల అవసరం మేరకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నామని రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు.ఈమేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రైతుల పక్షాన యూరియా కొరత లేకుండా చూడాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ, డైరెక్టర్, జిల్లా కలెక్టర్లతో మాట్లాడడం జరిగిందన్నారు. నర్సంపేట నియోజక వర్గంలోని సహకార సంఘాలకు సరిపడా యూరియాను పంపించడానికి అధికారులు స్పందించి అందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని, ఆందోళన చెందవద్దన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్ లు లేకుండా కొనుగోళ్ళు పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే పని చేస్తుందన్నారు. బోనస్ డబ్బులు కొంత మంది రైతులకు రాలేదని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో అట్టి బోనస్ ను సాధ్యమైనంత త్వరలో రైతులకు అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమంగళావారిపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్‌హౌగౌడ్ ,కాంగ్రెస్ మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ముస్తఫాహౌకాంగ్రెస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య భాను ,బొటిమీధతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు కిషన్‌హౌతదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

### పి ఎం జి యువసేన సభ్యులు.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదినం సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు కుంభమేళం నుంచి వాహనములలో తీసుకొచ్చిన పవిత్రగంగా జలాలను శివంపేట గ్రామ ప్రజలకు పంపిణీ చేస్తున్నామని పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా పి ఎం జి యువసేన సభ్యులు మాట్లాడుతూ శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దయవల్ల మరియు ఉమామహేశ్వర స్వామి దేవుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పి ఎం జి యువసేన సభ్యులు అన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 25 ,(సాక్షం న్యూస్ )
ప్రతి ఒక్క స్కానింగ్ సెంటర్లో తనిఖీలు నిర్వహించాలని,ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు . మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పిసిపిఎన్డిటి బహుళ సభ్యుల సమూచిత అధికార కమిటీ సభ్యుల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎల్ భాస్కర్ మాట్లాడుతూ టి సి పి ఎన్ డి టి ఆక్ట్ అమలు పరచడంలో తీసుకుంటున్న చర్యలు




గూర్చి వివరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కానింగ్ సెంటర్స్ ను తనిఖీలు నిర్వహించి స్కానింగ్ సెంటర్ మీద నిఘ పెట్టి ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఫామ్ ఎఫ్ ను ప్రతి గర్భిణీ స్త్రీకి రికార్డ్ చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎల్వి విద్యా చందన ,జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుకృత . ప్రోగ్రాం అధికారి డాక్టర్ చైతన్య, డెమో ఎండి ఫయాజుద్దీన్ , బారసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేనీ సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారి నాగరాజు , ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 25,(సాక్ష్యం న్యూస్)
విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ జిల్లా నాయకులు సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఏఐఎస్ఎఫ్ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ పేపర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ





టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో మొదటి మెట్టు లాంటిదని దీన్ని బలంగా వేస్తేనే మిగిలిన మెట్లు కూడా సులువుగా ఎక్కవచ్చని వారన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ సాయి,నాగేంద్రబాబు ,మాజీ విద్యార్థి సంఘ నాయకులు ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం , మాజీ వార్డు మెంబర్ వజ్జా వెంకటేశ్వర్లు,ఎనెక కామరాజు,పాఠశాలల అధ్యాపక బృందం, తదితరులు, పాల్గొన్నారు.

## శివాలయాల్లో ఏర్పాట్లు పూర్తి ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 25,( సాక్షం న్యూస్ )
రామానుజవరం, కొండాయిగూడెం శివాలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పూర్తి అయినట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి తెలిపారు .మంగళవారం రామానుజవరం ,కొండాయిగూడెం పంచాయతీలలోని భ్రమరాంబ సమేత వైద్యనాథ లింగేశ్వర స్వామి దేవస్థానం శివాలయ%శీ% గుడి వద్ద నేడు మహాశివరాత్రి వేడుకలలో భాగంగా శివకల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారని అన్నారు. ఈ ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని, గోదావరి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో భక్తులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పంచాయతీ, రెవిన్యూ, పోలీస్ శాఖల సహకారంతో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని సూచించారు. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ,గుడి ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం వైద్య సహాయం అందుబాటులో ఉంచడం, గోదావరి ఒడ్డున భక్తుల కోసం ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు చంద్రశేఖర్ , ఆలయ పూజారి పవన్ ,రాంబాబు , తమ్మిశెట్టి సాంబా , పోతనబోయిన నవీన్ , తదితరులు ,పాల్గొన్నారు.



# వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఫిబ్రవరి 25 ,(సాక్ష్యం న్యూస్ )
వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీ లో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో అసంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందనీ తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త



ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అన్నారు. వంటశాలలోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదేవిధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత తయారీ గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు,కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు



అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, పాఠశాల , కళాశాల సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 25 ,(సాక్ష్యం న్యూస్)
ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా ,అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నేడు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉ



ండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించరాదని, అంటే ఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్ , సంబంధిత అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి నివేదికలను అందించాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 25 ,(సాక్షం న్యూస్)
జిల్లాలో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం అభివృద్ధి లో ఉంది



కావునా ఆయా రంగాలలో నైపుణ్య శిక్షణ ఇచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు .మంగళవారం కమిటీ సమావేశం చైర్మన్ జిల్లా కలెక్టర్ కన్వీనర్ జిల్లా ఉపాధి అధికారి ఇతర అధికారుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ అన్ని డిపార్టుమెంట్స్ కూడా వారి విభాగాల్లోని స్కీముల వివరాలు ఒక దగ్గర సేకరించి పాంప్లెట్స్ రూపం లో ప్రజలందరికీ అందుబాటు లో ఉంచాలన్నారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ కు సంబంధించి అనేక డైరీ బై ప్రొడక్ట్స్ పెంపొందిచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు . ఐటిడిఏ పరిధిలోని ట్రైనింగ్ సెంటర్ లలో కూడా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు .వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖ అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో రావాలని సూచించారు.

## పోలీసులు రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 25 ,(సాక్ష్యం న్యూస్)
జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి మొబైల్స్ ను తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు .మంగళవారం ఎస్పీ కార్యాలయంలో గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను




పోగొట్టుకున్న 170 మంది బాధితులకు తిరిగి వారి ఫోన్లు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావునా ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సిఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని పోర్టల్ ద్వారా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయ డంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు . అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగ రాజు రెడ్డి , ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ ఫ్యాక్టరీ మూసివేయడంతో 650 మంది కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు.

ములుగు ప్రతినిధి
ఫిబ్రవరి 25(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా కమలాపురం గ్రామంలో జరిగిన భిల్ట్ ఫ్యాక్టరీ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరై న



అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య (న్యూ) ఏఐఎఫ్ టి యు (న్యూ) అధ్యక్షులు కామ్రేడ్ గుర్రం విజయకుమార్ మాట్లాడుతూ1979 లో స్థాపించబడిన బెల్టు పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించింది. కానీ బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసినది. దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయి ఈ రోజు చెట్టుకొకరు పుట్టకొకరుగా కార్మికులు చెల్లాచెదరైనారు. యాజమాన్యం పరిశ్రమను మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినారు. చివరకు లేబర్ కోర్టు ద్వారా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని తీర్పు ఇచ్చినది కానీ లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడినారు. ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బెల్ట్ పరిశ్రమలు తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చాక కార్మికుల మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల కొట్టలు కొడుతున్నారు. ఇదే అదనగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేపులు దులుపుకుంది. కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారు మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారు ఇలాంటి



పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ను పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే రైమ్స్ బెల్ట్ పరిశ్రమలు ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు. కార్మిక వర్గం కూడా తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులను కోరారు. ఈ జనరల్ బాడీలో ఏఐకేఎం కెఎఫ్ నాయకులు కామ్రేడ్ ప్రసాదన్న, ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా నాయకులు పల్లె బోయిన స్వామి, కార్మిక సంఘం నాయకులు గూడ యాదగిరి, పంజాల సత్యనారాయణ, వెంకట్రామరాజు, మల్లేశం, ఐలయ్య స్వామి, కృష్ణ, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనకు సీపీఐ పోరాటం చేస్తాం : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ఉమ్మడి వరంగల్ బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
పేద ప్రజల అభ్యున్నతి కోసం సమ సమాజ స్థాపనకు సీపీఐహా పోరాటం చేస్తుందనిహాసీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం వరంగల్ నగరంలో వరంగల్ ఎల్బీనగర్ లోని అబ్బాస్ వేడుకల మందిరంలో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సీపీఐ చరిత్రను, పార్టీ భూ




పోరాటాలు కార్మికుల కోసం పోరాటాలు, రైతాంగ పోరాటాలు విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఓట్లు, సీట్లు రాజకీయాలు అంశాలను పక్కన పెట్టి పేదలకు న్యాయం చేకూర్చే విధంగా విజయపథంలో సీపీఐ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి మేకల రవి నాయకులు గన్నారపు ం వే ం ష్ దాస్మియా బుస్సా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం

### దాడిలో ముగ్గురు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు
### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం, డిప్యూటి సిఎం
### మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం ప్రకటన

మదనపల్లె,ఫిబ్రవరి25(సాక్ష్యం): అన్నమయ్య జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద భక్తులపై దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. శివరాత్రిని పురస్కరించుకుని వై.కోటకు చెందిన భక్తులు ఆలయానికి నడుచుకుని వెళు తుండగా వారిపై ఏనుగులు దాడి చేశాయి. మృతులను వంకాయల దినేష్, తుపాకుల మణమ్మ, చంగల్ రాయుడుగా గుర్తించారు. ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడటంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం ప్రకటించారు. ఏనుగుల దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.5లక్షల పరిహారం ప్రకటించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌ను వై.కోటకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. అసెంబ్లీ నుంచి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించాలన్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని అటవీశాఖ అధికారులను పవన్ ఆదేశించారు.

## కోటప్పకొండకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ట్రిప్పులు

గుంటూరు,ఫిబ్రవరి25(సాక్ష్యం): కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండతో పాటు ఇతర ఆలయాలకు సోమవారం నుంచి అదనపు బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీఅధికారులు తెలిపారు. భక్తులకు రద్దీకి అనుగుణంగాబస్సులను ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, కోటప్పకొండ కింద, పైనతో పాటు ఇతర శైవక్షేత్రాలలో మొత్తం క్యాంపులను ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బంది పర్యవేక్షించనున్నట్లు ఆర్ఎం తెలిపారు. అలానే మార్గమధ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కోటప్పకొండ పైకి, కిందకి రాకపోకల కోసం ప్రత్యేకంగా బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సాధారణ భక్తులతో పాటు వీఐపీల కోసం ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు ఆర్ఎం తెలిపారు. రెండు మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో బస్సులను తిప్పుతారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకునే వీలుంది. గుంటూరు నుంచి నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లవచ్చు.అటు చిలకలూరిపేట రోడ్డులో, ఇటు నరసరావుపేట వైపు కూడా ప్రత్యేకంగా బస్‌స్టేషన్ ఏర్పాటు చేసారు. వందలాది బస్సులు వెంట వెంటనే తిరుగుతుంటాయి. రాత్రి అయ్యేసరికి కొండ వద్ద జనసంద్రమై ఉంటుంది.కార్తీకమాసంలో కొండ పైకి సోమవారం, ఆదివారం రోజుల్లో బస్సులు తిరుగుతాయి. నరసరావుపేట, కోటప్పకొండ, చిలకలూరిపేటకు నిత్యం బస్సులు తిరుగుతుంటాయి.

## గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైకాపా తీరు గర్హనీయం

### సభ్యత మరచి ప్రవర్తించిన మాజీ సిఎం
### స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసహనం

అమరావతి,ఫిబ్రవరి25(సాక్ష్యం): అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా? అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు.

## ఎపిలోనూ జన కులగణన చేపట్టండి

### చంద్రబాబు, పవన్‌లను కోరిన విహెచ్

అమరావతి,ఫిబ్రవరి25(సాక్ష్యం): తెలంగాణ తరహాలో ఎపిలోనూ కులగణన చేపట్టాలనికాంగ్రెస్ నేత వి.హనుమంతరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కలిశారు. జనగణన కుల ప్రాతిపదికన జరగాలని కోరారు. అలాగే డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రధాని మోడీతో సత్సంబంధాలు ఉన్నాయి.. కచ్చితంగా కుల ప్రాతిపదికన జనగణనపైన మోడీతో చర్చించాలని హనుమంతరావు కోరారు. తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డి ఇప్పటికే తెలంగాణలో జనగణన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్‌లను కుల ప్రాతిపదికన జనగణన చేయాలని కోరడానికి కలిశానని తెలిపారు. బీసీలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని అడిగానన్నారు. కర్నూలు దగ్గర పెదపాడు గ్రామానికి దామోదర సంజీవయ్య పేరు పెట్టాలి.. ఆ ప్రాంతంలో స్మృతి వనం కట్టాలని వీహెచ్ పేర్కొన్నారు. అందుకోసం పవన్ కళ్యాణ్ కోటి రూపాయల విరాళం ఇచ్చారని తెలిపారు. మరోవైపు.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని వీహెచ్ ఆరోపించారు. నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి.. చనిపోయినప్పుడు కూడా సొంత ఇల్లు లేదని అన్నారు. ఆయనకి న్యాయం జరగాలని వి.హనుమంతరావు కోరారు. రాజకీయలలో డబ్బులు సంపాదించడం ఒక సిస్టం అయ్యింది.. పవన్ చొరవ తీసుకోవాలి, సహకరించాలన్నారు. మరోవైపు.. జనగణనతో పాటు కులగణన కూడా జరగాలి పవన్‌ని కోరుతున్నానన్నారు. ఏపీలో కాంగ్రెస్ భవిష్యత్తులో అధికారంలోకి వస్తుందని వీహెచ్ తెలిపారు.

## సభలో జగన్ తీరు సరికాదు

విశాఖపట్టణం,ఫిబ్రవరి25(సాక్ష్యం): ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్ నిలిచింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పిన జగన్ పీచేముడ్ అన్నట్లుగా సోమవారం శాసనసభకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు గందరగోళం సృష్టించినప్పటికీ జగన్ నవ్వుతూ కూర్చున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. సభలో జగన్ ప్రవర్తించిన తీరుపట్ల అధికారపక్షం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. కేవలం అటెండెన్స్ కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారని ధ్వజమెత్తుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు స్పందిస్తూ.. జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకులని.. జగన్‌కు చంద్రబాబు సమకాలీకుడు కాదని ఆయన గ్రహించాలన్నారు. 11 సీట్లు వచ్చిన జగన్ అసెంబ్లీలో మూసుకొని కూర్చోవాలంటూ కామెంట్స్ చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ను స్వాగతించకుండా జగన్ వ్యవరిస్తున్న తీరు సరికాదన్నారు. జగన్ ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు.

# వైసిపి పాలనలో సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్

**గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసిపి రచ్చ**

**ఐదేళ్లు ఎలాంటి ఇబ్బందులు పడ్డామో చూశాం**

**అన్నివర్గాలను వేధించిన తీరు ప్రజలంతా చూశారు**

**అసెంబ్లీలో అల్లరి చేస్తే కేసులుండవనే ధీమాతో ఇలా చేస్తారా**

**కూటమి ప్రజల కోసం ఏర్పడింది...ప్రజల కోసమే పనిచేస్తుంది**

**గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు**



అమరావతి,ఫిబ్రవరి25(సాక్ష్యం): వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో కూడా రాసి ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు.అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కల్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాప్ చెప్పాలని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పత్రికాధిపతులపై దాడులు, టీడీపీ నేతలపై జరిగిన దాడులు, 53రోజులు చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తుకు వచ్చింది, అమరావతి రైతులును పెట్టిన హింస గుర్తుకువచ్చిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ఆయన ప్రసంగించినందుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి వైసీపీ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దని సీఎం చంద్రబాబు చెప్పారని.. అయినా వైసీపీ సభ్యుల వ్యవహారశైలి మారలేదని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న సభలో నుంచి వైసీపీ సభ్యులు బయటకు వెళ్లిపోవడంలో తమ తప్పులేకపోయినా గవర్నర్‌కు ప్రభుత్వం తరపున క్షమాపణలు చెప్పామని అన్నారు. గత జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆడటంతో పెట్టుబడులు రాక ఏపీ ఆర్థిక పరిస్థితి క్షీణించిందని వాపోయారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఈ సవాళ్లను ఎదుర్కొని ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్నారని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. గత కొంత కాలంగా రాష్ట్రం ఆర్థిక సుస్థిరత కోల్పోయినా సీఎం చంద్రబాబు దారిలో పెడుతున్నారని చెప్పారు.

పంచాయితీరాజ్‌లో అవినీతికి తావు లేకుండా ఉద్యోగుల బదిలీలు చేశామని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. గ్రామ సభలు రికార్డు స్థాయిలో ప్లలె పండుగ రూపంలో నిర్వహించామని పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 4500 కోట్ల వ్యయంతో 30వేల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. ఆరునెలల్లో 4300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 22500 గోకులాలను నిర్మించామని తెలిపారు. 268 మినిగోకులాలను మాత్రమే వైసీపీ ఐదేళ్లలో ఏర్పాటు చేసిందన్నారు. విజన్ 2047కు అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు జలజీవన్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. వీసీల నియామకాన్ని మెరిటోరియస్ ఓరియంటెడ్‌గా మంత్రి నారా లోకేష్ నియమించారని.. దానికి ఆయనను అభినందిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ఏపీలో అటవీ విస్తీర్ణం 50శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని దేవాలయాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయి. అక్కడికి అడవిలో కొత్తదారి గుండా భక్తులు వెళ్లారు. అందుకే ఏనుగులు దాడి చేశాయి.. గున్న ఏనుగులను పంపాలని చూడటంతో దాడి చేశాయి. కుంకి ఏనుగుల కోసం కర్నాటకకు వెళ్తే అక్కడి వారు రూ.125 కోట్లు తమకు లాభం వచ్చిందని అన్నారు. ఇక్కడి ఎర్రచందనం అక్కడ పట్టుకొని ఆ ఆదాయం పొందారు... ఈ విషయం గత అటవీ మంత్రి ఎలా చూస్తారు ఆయనే అటవీ భూమిని ఆక్రమించారు. గిరిజన ప్రాంతాల్లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గిరిజన ప్రాంతాల్లో రహదారులు వేశాం... దీంతో ఆయా ప్రాంతాల్లో ఆంబులెన్స్ కూతలు వినపడ్డాయి. వైసీపీ పాలనలో ఏపీ నలిగిపోతున్న కాలంలో వారి ప్రభుత్వం ఇంకోసారి వస్తే రాష్ట్రం ఏమవుతుంది. గత ప్రభుత్వంలో ఎంత మంది ఇబ్బంది పడ్డారు అంటే 90శాతం మంది చేతులెత్తారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లాం. డిస్ ఇన్వెస్టమెంట్‌కు వైసీపీ మద్దతు పలికింది. మేము ఉక్కు ప్రైవేటీకరణపై పునరాలోచించాలని కోరాం. విశాఖ ఉక్కును కాపాడలేమని చెప్పినా ముఖ్యమంత్రి చాలా బలంగా తీసుకువెళ్లారు. గత ప్రభుత్వం స్టీల్ ఎ÷-లాంట్‌ను ముక్కలు చేసి అమ్ముకోవాలని చూసింది. ఇలాంటి స్టీల్ ఎ÷-లాంట్‌ను ముఖ్యమంత్రి నేతృత్వంలో కాపాడాం. వైసీపీని ఐక్యకార్యచరణ ప్రకటించమంటే ప్రకటించలేదు... ఇప్పుడు మేము నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం' అని పవన్ కల్యాణ్ తెలిపారు. సంకీర్ణంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కూటమి అధికారంలోకి రాగానే పోలవరంను కాపాడగలిగాం, రూ.12వేలకు పైగా నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేశాం. అమరావతి నిర్మాణాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తుంది. కేంద్రం ఇచ్చిన మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రి సహా ఆందరం ఇబ్బందిపడ్డాం. సంకీర్ణ ప్రభుత్వం చాలా చాలెంజ్. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కలిసి ఉంటామంటే మేము ప్రజల కోసం కలిసి ఉంటాం. సంకీర్ణ ప్రభుత్వం కలిసి ఉండేలా 15 సంవత్సారాల పాటు కలిసి ఉంటామని హమీ ఇస్తున్నాం. కూటమి విషయాలు మా కుటుంబ విషయం. ఇంకొక్కసారి మాత్రం గవర్నర్‌కు గౌవరం ఇవ్వని పార్టీని అధికారంలోకి రానివ్వం. ధామాషా ఓటింగ్ ప్రకారం ప్రతిపక్షం కావాలంటే వారు జర్మనీ వెళ్లాలి అక్కడే అవకాశం ఉంది. ప్రతిపక్షం ఉండాల్సిన సమయంలో అధికార పక్షం... ప్రతిపక్షం మేమే. తిరుపతిలో తొక్కిసలాట విషయంలో క్షమాపణలు చెప్పామంటే మనం తప్పుచేయకూడదనే.. ఆరోజు మనం సారీ చెప్పకపోతే వారి బలాన్ని పెంచిన వారము అవుతాము. మనకు విభేదాలు ఉంటాయి... తల్లికి పుట్టిన బిడ్డలకే విభేదాలు ఉంటాయి. కంఠంలో ప్రాణం ఉన్న వరకూ రాష్ట్రం అభివృద్ధి కోసం పనిచేస్తాం. దేశం కోసం ప్రాణాన్ని అయినా ఇస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## కూటమి కరపత్రాన్ని గవర్నర్‌తో చదివించారు

### అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేశారు
### కనీసం బడ్జెట్ అయినా ప్రజల ఆశలకు అనగుణంగా ఉండాలి
### మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల



విజయవాడ,ఫిబ్రవరి25(సాక్ష్యం): శాసనసభ బ్జడెట్ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరమని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్దాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్ప.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత? 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు.

## ఎపిలో విపక్ష అంటే..వైఎస్సార్‌సిపియే

### ప్రతిపక్ష నేత ఇవ్వడానికి బాబుకు భయం
### అసెంబ్లీలో అబద్దాలు చెబుతున్న బాబు
### వైకాపా నేత కురసాల కన్నబాబు విమర్శలు

కాకినాడ,ఫిబ్రవరి25(సాక్ష్యం): ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర వైఎస్సార్‌సీపీదే. వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇస్తే తన రంగు బయటపడుతుందని చంద్రబాబు భయపడుతున్నారు. చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ అన్నా.. వైఎస్ జగన్ అన్నా భయమే.' వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. ధన్యవాదాలు తీర్మానంలో సీఎం చంద్రబాబు మాటలు వింటే..ఎవరి దప్పు వాళ్ళు కొట్టుకోవాలి అని సినిమా డైలాగ్ గుర్తుకువస్తుంది. గౌరవ సభలో చంద్రబాబు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని కన్నబాబు మండిపడ్డారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కురసాల కన్నబాబు మీడియాతో మాట్లాడారు. సభా మర్యాదలు చూస్తే చిత్రంగా ఉంది. సభా మర్యాదలను మంట కలిపే శ్రీకారం చుట్టుంది చంద్రబాబే. ఎన్టీఆర్‌ను పదవి లోంచి దించే సమయంలో ఆయనకు మైక్ ఇవ్వలేదు. మాజీ గవర్నర్ నరసింహన్ చంద్రబాబును చూసి బిత్తరపోయారు. హరిచందన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు చంద్రబాబు ఏవిధంగా కించపరిచారో అందరికి తెలుసు. వీళ్లా సభలో వైఎస్సార్‌సీపీ గవర్నర్‌కు మర్యాద ఇవ్వలేదు అని అంటున్నారు. నిరనసగా వాకౌట్ చేసి వెళ్లి పోవడం చాలా కాలం నుంచి నడుస్తోంది. చాల పార్టీలు చేస్తున్నాయి. ధన్యవాదాలు తీర్మానంలో చంద్రబాబు మాటలు వింటే..ఎవరి దప్పు వాళ్ళు కొట్టుకోవాలి అని సినిమా డైలాగ్ గుర్తుకువస్తుంది. గౌరవ సభలో చంద్రబాబు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రజలు ఏమీ అనుకుంటున్నారో తెలుసుకోండి. గ్రూప్-2 అభ్యర్థులైతే..తాము తప్పు చేశామని చెప్పులతో కొట్టుకుంటున్నారు. గత ప్రభుత్వం రూ.14 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆబద్దాలు చెప్పారు. రూ.7 లక్షల కోట్ల అప్పు అని తేలింది. ఒక అబద్దాన్ని జనంలోకి తీసుకు వెళ్లి దానిని నిజమని నమ్మిస్తారు. ఈ తొమ్మిది నెలల కాలంలో లక్ష కోట్లు కూటమి ప్రభుత్వం అప్పులు చేసింది. ఆ అప్పులు దేని కోసం ఖర్చు చేశారు? ఏ వర్గాన్ని వదలకుండా మోసం చేయడానికి సిగ్గులేదా?. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారు. నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెబుతున్నారు.వీసీలను రాత్రికి రాత్రి బెదిరించి రాజీనామాలను చేయించారు. దీనిపై విచారణ జరిపించండి. తొమ్మిది నెలల కాలంలో మీ అసలు రంగు బయట పడింది. ప్రతిపక్ష హోదా మీద పార్లమెంటు చట్టం ఏం చెప్పిందో తెలుసుకోండని అన్నారు. వైఎస్సార్‌సీపీ అంటే మీకు భయం.. వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా మీ పాలనను ఎండగడతారని భయం. 151 సీట్లు వచ్చినా..11 సీట్లు వచ్చినా టీడీపీ వైఎస్ జగన్ చూసి భయపడుతోంది. ఆ ఒకే ఒక్కడు 49 శాతం ఓటు బ్యాంక్ పొందారు. ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర వైఎస్సార్‌సీపీదే అని అన్నారు.

## హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం

### గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చొప్పించారు
### మండలిలో ఘాటుగా స్పందించిన వైకాపా ఎమ్మెల్సీ వదురు కళ్యాణి

అమరావతి,ఫిబ్రవరి25(సాక్ష్యం): మండలిలో గవర్నర్ ప్రసంగంపై చర్చలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ వరుద కళ్యాణి ప్రసంగాన్నిఅడ్డుకునేందుకు మంత్రులు ప్రయత్నించారు. ఆమె ప్రసంగాన్ని మంత్రి నారా లోకేష్ అడ్డుకున్నారు. నాలుగు లక్షల ఉద్యోగాలు చెప్పలేదంటూ మంత్రి నారా లోకేష్ తెలిపారు. గవర్నర్ ప్రసంగంలో కల్పించినట్టు రాశారని వరుదు కళ్యాణి అన్నారు. మంత్రులు మాటిమాటికీ అడ్డు తగలడంపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రుల తీరుపై బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఉద్యోగాలు ఇచ్చేశాం అని ఎలా చెప్తారంటూ బొత్స అభ్యంతరం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం టీడీపీ, జనసేన పై ఆధారపడి ఉన్నా ప్రత్యేక హోదా సాధించలేదన్న వరుదు కళ్యాణి వ్యాఖ్యల పట్ల మంత్రి నారా లోకేష్ మళ్లీ అభ్యంతరం తెలిపారు.

మేం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇచ్చాం.. మా మీద కేంద్ర ప్రభుత్వం ఆధారపడిందని ఏనాడూ అనలేదంటూ మంత్రి లోకేష్ చెప్పుకొచ్చారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కేంద్రంలో ఉన్నది వీళ్ల ఉమ్మడి ప్రభుత్వం కాదా..?. మా మీద ఆధారపడలేదని చెప్తారా..?. రాష్ట్ర ప్రయోజనాల కోసమన్నారు. అదే మా సభ్యురాలు చెప్తున్నది. 2014 నుండి 2019 మధ్యలో ప్యాకేజీ కోసం హోదాను వదిలేయలేదా..?' అంటూ విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం వాస్తవాలకు విరుద్ధంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. 'చంద్రబాబు పాలన గొప్పలు చెప్పుకుంటున్నారు.. కానీ ఓటేసిన జనం చెప్పులతో కొట్టుకుంటున్నారు. తొమ్మిది నెలల్లో రైతులు, మహిళలు, పేదల జీవితాలు తలకిందులై పోయాయి. సూపర్ 6 పథకాలకు ఎగనామం పెట్టడం సుపరిపాలనా..?. ఉద్యోగులకు డీఏ, ఐ ఆర్, పీ ఆర్ సీ ఇవ్వకపోవడమే సుపరిపాలనా..?. అమ్మ ఒడి, రైతు భరోసా ఎగ్గొట్టడం సుపరిపాలన అవుతుందా.?' అంటూ వరుదు కళ్యాణి నిలదీశారు. 'రూ.15 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపారు. 60 శాతం నిత్యావసర వస్తువులు ధరలు పెంచారు. 4 లక్షలు ఉద్యోగాలు ఇచ్చేశాం అని చెప్పారు..ఎక్కడ ఇచ్చారు..? చూపించండి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ జగన్ 6 నెలల్లో లక్షా 25 వేల ఉద్యోగాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం.. తొలి సంతకం పెట్టిన మెగా డీఎస్సీని కూడా పూర్తి చేయలేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కూడా ఇవ్వకుండా మోసం చేశారు. టీడీపీ పై ఆధారపడ్డ కేంద్ర ప్రభుత్వం ఉన్నా ప్రత్యేక హోదాను సాధించలేదని వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో పదేపదే మంత్రులు అడ్డు తగలడంపై మండలి ఛైర్మన్ మోషెన్ రాజు అభ్యంతరం చెప్పారు. ఇలా అయితే సభ ఎలా ముందుకు వెళుతుందన్నారు. సభ్యులు మాట్లాడక అభ్యంతరాలను సమాధానంలో చెప్పాలన్నారు.

## గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశలేదు

### మీడియాతో బొత్స సత్యనారాయణ

అమరావతి,ఫిబ్రవరి25(సాక్ష్యం): గవర్నర్ ప్రసంగంలో దశ లేదు.. దిశలేదు.. ఓ క్లారిటీ లేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో బొత్స మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చాలా శ్రమించి ప్రసంగం కొనసాగించారు. ఆయన ప్రసంగంలో దశలేదు.. దిశలేదు. ఓ క్లారిటీ లేదు. సుప్రీంకోర్టు జడ్జీగా పనిచేసిన వ్యక్తితో అబద్దాలు, అసత్యాలు చెప్పించారు.19 మంది వీసీలతో బలవంతంగా రాజీనామాలు చేయించారు. వీసీలు తమ రాజీనామాల లేఖలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ నుండి ఫోన్స్ వచ్చాయని, అందుకే రాజీనామా చేశామని పేర్కొన్నారు. వీసీలు రాజీనామాలపై కమిటీ వేయాలని డిమాండ్ చేశాం.. వేస్తామన్నారు. తర్వాత మాట మార్చారు. 19 మంది వీసీల రాజీనామా లేఖల్ని బయట పెట్టాలి. ఒకేసారి అంతమంది వీసీలు ఎందుకు రాజీనామా చేశారో చెప్పాలి. ప్రభుత్వాలు వస్తుంటాయి.. మారుతుంటాయి. అది వ్యవస్థ.. దాన్ని మార్చితే ఎలా? అన్నారు. ప్రజా వ్యతిరేక, ప్రజలకు మేలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. సందర్భం, సమయం కానీ అంశాలు సభలో మాట్లాడం సమంజసం కాదు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతున్నారు. మంత్రి లోకేష్ ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదు. గ్రూప్ 2 మెయిన్స్‌పై లోకేష్ ట్వీట్ చేశారు.. మేం మా అభిప్రాయం చెప్పామని అన్నారు. వాకౌట్ చేయడానికి రెండు కారణాలు.ప్రసంగంలో దశ ,దిశ లేదు. గవర్నర్‌తో విధ్వంసం అనే మాట మాట్లాడించొచ్చా? మాట్లాడిన దాంట్లో కూడా అద్భుతాలు ఉన్నాయా అంటే అది లేదు. 2047కి సూపర్ టెండర్ అంట..అంటే సూపర్ సిక్స్ పోయిందా?' అని బొత్స ప్రశ్నించారు.

# సచిన్ కంటే కోహ్లీనే గొప్ప..



## మాజీ క్రికెటర్ల ప్రశంసలు

చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో అజేయ సెంచరీతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. వన్డేల్లో 51 వసెంచరీ చేసిన ఒక ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు చేసిన మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు. అలాగే అత్యంత వేగంగా వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయిని చేరుకున్న క్రికెటర్ గా కోహ్లీ రికార్డులకెక్కాడు. కెరీర్ లో 299వ వన్డే ఆడిన కోహ్లీ.. 287వ ఇన్నింగ్స్ లోనే తను 14 వేల రన్స్ ను చేరుకున్నాడు. దీంతో సచిన్ పేరిట ఉన్న అత్యంత వేగవంతంగా 14 వేలు పరుగులు చేసిన రికార్డు (350 ఇన్నింగ్స్) ను భారీ తేడాతో అధిగమించాడు. 63 ఇన్నింగ్స్ ముందుగానే కోహ్లీ ఈ మార్కుకు చేరుకోవడం విశేషం. తాజాగా కోహ్లీ ఘనతలను నిశితంగా పరిశీలించిన ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్లు మైకేల్ అథర్టన్, నాసిర్ హుస్సేన్ అతనిపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ ఫార్మాట్లో అతనే అత్యుత్తమ ఆటగాడని పేర్కొంటున్నారు. కోహ్లీకి ముందు వరకు వన్డేలలో మేటి బ్యాటర్ గా సచిన్ ను పరిగణించేవారని, ఇప్పుడు ఆ స్థానం కచ్చితంగా కోహ్లీకి దక్కుతుందని అథర్టన్ వ్యాఖ్యానించాడు. 51 సెంచరీలు చేయడమంటే మాములు విషయం కాదు. అది కూడా ఛేజింగ్ లో చాలా ఎక్కువ సెంచరీలు (28 శతకాలు) చేయడం గొప్ప విషయమని అంగీకరించాడు. ఈ ఘనతలను చూసుకున్నట్లయితే ఈ ఫార్మాట్లో కోహ్లీనే గొప్ప ప్లేయరని కితాబిచ్చాడు. ఈ విషయంలో నాసిర్ కూడా అతనితో అంగీకరించాడు. ఈ ఫార్మాట్లో సచిన్, కుమార సంగక్కర (శ్రీలంక), ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా)లాంటి ఉత్తమ ప్లేయర్లు ఉన్నప్పటికీ, కోహ్లీకి వారు సాటిరారని పేర్కొన్నారు. కొంతవరకు మాత్రమే వారి ఘనతలు సొంతమని, కోహ్లీ మాత్రం ఎవర్ గ్రీనని వ్యాఖ్యినించారు. ఇక కోహ్లీ అన్ని ఫార్మాట్ల ప్లేయర్ అని, అయితే అతని ఆటతీరుకు వన్డేలు సరిగ్గా సరిపోతాయని, ఈ ఫార్మాట్లో అతడిని మించిన వారు లేరని అథర్టన్ తెలిపాడు. ఈ ఫార్మాట్లో 14 వేల పరుగులు దాటిన ప్లేయర్లు ప్రస్తుతం ముగ్గురు మాత్రమే ఉన్నారు. సచిన్ టెండూల్కర్ (18,426), సంగక్కర (14,234), విరాట్ కోహ్లీ (14085) ఉన్నారు. అయితే త్వరలోనే సంగక్కరను అధిగమించి సెకండ్ ప్లేస్ లోకి కోహ్లీ వెళ్లే అవకాశముంది. సంగక్కరను అధిగమించడానికి కోహ్లీకి మరో 150 పరుగుల అవసరం ఉంది. మెగాటోర్నీలో భారత్ కు మరో లీగ్ మ్యాచ్ తోపాటు రెండు నాకౌట్ మ్యాచ్ లు సెమీ ఫైనల్, ఫైనల్ (క్వాలిఫై అయితేనే) మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ఫామ్ లో సంగక్కరున ఈ టోర్నీలో కోహ్లీ దాటుతాడని పలువురు విశ్లేషిస్తున్నారు. మార్చి 2న న్యూజిలాండ్ తో చివరి లీగ్ మ్యాచ్ , 4న తొలి సెమీ ఫైనల్, 9న ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.

# సంపాదనలోనూ కోహ్లి టాప్..

క్రికెట్ అనగానే చాలా మందికి విరాట్ కోహ్లి పేరు గుర్తొస్తుంది. అంతలా అతడు క్రికెట్‌ని శాసిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి భారత్‌ని గెలిపించాడు. టఫ్ కండిషన్స్‌లో సెంచరీతో క్రికెట్ కింగ్ ఫామ్‌లోకి వచ్చాడు. విరాట్ క్రికెట్ రికార్డుల గురించి క్రికెట్ ఫ్యాన్స్‌కు తెలుసు. కానీ కోహ్లి పెట్టుబడుల గురించి చాలామందికి తెలియదు. భారత్‌లో ఎక్కువ జీతం తీసుకునే క్రికెటర్లలో విరాట్ ఒకరు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా కేటగిరీలో ఉన్నాడు. అంటే బీసీసీఐ నుంచి ఏటా రూ.7 కోట్లు అందుతాయి. ఒక్కో టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, ఒక్కో వన్డే ఇంటర్నేషనల్ )కి రూ.6 లక్షలు సంపాదిస్తాడు. అదే టీ20 మ్యాచ్‌కి అయితే రూ.3 లక్షలు ఇస్తుంది. కోహ్లి ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడతాడు. సంవత్సరానికి ఆర్‌సీబీ నుంచి రూ.15 కోట్లు సంపాదిస్తాడు. క్రికెట్‌తో పాటు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ ద్వారా సంవత్సరానికి రూ.10 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. కోహ్లి రియల్ ఎస్టేట్‌లో భారీగా పెట్టుబడులు పెట్టాడు. గురుగ్రామ్‌లో రూ.80 కోట్ల విలువైన ప్రాపర్టీ ఉంది. ముంబైలో రూ.34 కోట్ల విలువైన ప్రాపర్టీ కూడా కొన్నాడు. ఇటీవల అలీబాగ్ (ముంబై)లో రూ.20 కోట్లకు 2 ప్రాపర్టీలను కొనుగోలు చేశాడు. విరాట్ కేవలం తెలివైన పెట్టుబడిదారుడు, ఎంట్రప్రెన్యూర్. సుమారు 13 వేర్వేరు కంపెనీలలో వాటాలు ఉన్నాయి.

# ప్రీతి జింటాపై అవినీతి ఆరోపణలు.. !

- బ్యాంక్‌లో రూ.18 కోట్ల రుణం తీసుకొని ఎగ్గొట్టిందని ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీపై ప్రీతి జింటా ఆగ్రహం
- తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని మండిపాటు

కాంగ్రెస్ పార్టీపై పంజాబ్ కింగ్స్ కో-ఓనర్, బాలీవుడ్ వెటరన్ హీరోయిన్ ప్రీతి జింటా ఆగ్రహం వ్యక్తం చేసింది. తప్పుడు వార్తలను ప్రచారం చేసేందుకు సిగ్గుండాలని మండిపడింది. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ప్రీతి జింటా రూ.18 కోట్ల రుణం తీసుకొని ఎగ్గొట్టిందని కేరళ కాంగ్రెస్ పార్టీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల వేదికగా ఆరోపించింది. ఈ రుణాన్ని మాఫీ చేసుకునేందుకు ప్రీతి జింటా తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించిందని కూడా పేర్కొంది. గత వారం ఆ బ్యాంకును మూసేయడంతో డిపాజిటర్లు రోడ్డున పడ్డారని రాసుకొచ్చింది. ఈ పోస్ట్‌కు ప్రీతి జింటా ఫొటోను చూడా జత చేసింది. ఈ ఆరోపణలపై ప్రీతి జింటా ఘాటుగా స్పందించింది. తన సోషల్ మీడియా ఖాతాలను తానే సొంతంగా నిర్వహించుకుంటున్నానని స్పష్టం చేసింది. తన సోషల్ మీడియా ఖాతాలను ఎవరికీ ఇవ్వలేదని పేర్కొంది. అంతేకాకుండా తాను తీసుకున్న రుణాన్ని ఎవరూ మాఫీ చేయలేదని స్పష్టం చేసింది. పదేళ్ల క్రితమే బ్యాంకు నుంచి తాను రుణం తీసుకొని పూర్తిగా తీర్చేశానని కూడా పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్ చూసి తాను షాక్ అయ్యానని, తనపై ఇలా తప్పుడు ప్రచారం చేయడానికి సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రీతి జింటా వరుస పోస్టులు పెట్టింది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్న ప్రీతి జింటా వ్యాపారాలను చూసుకుంటుంది. ఐపీఎల్ టీమ్ పంజాబ్ కింగ్స్‌కు కో-ఓనర్‌గా వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు మద్దతుగా స్టాండ్స్‌లో సందడి చేయనుంది. ఐపీఎల్ 2025 సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ తమ జట్టును పూర్తిగా మార్చేసింది. హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్‌ను నియమించుకున్న ఆ జట్టు.. శ్రేయస్ అయ్యర్‌ను సారథిగా ఎంపిక చేసింది. అతన్ని వేలంలో రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.



# టోర్నీ నుంచి పాక్, బంగ్లా ఔట్

## సెమీస్ కు దూసుకెళ్ళిన భారత్, న్యూజిలాండ్

ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్, న్యూజిలాండ్ సెమీస్ కు దూసుకెళ్లాయి. సోమవారం గ్రూపు-బిలో భాగంగా జరిగిన లీగ్ మ్యాచ్ లో బంగ్లాదేశ్ పై 5 వికెట్లతో న్యూజిలాండ్ విజయం సాధించింది. ఈ విజయంతో చెరో రెండు విజయాలతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే నాకౌట్ కు చేరుకున్నాయి. దీంతో మార్చి 2న కివీస్, భారత్ ల మధ్య, ఈనెల 27న పాక్, బంగ్లాల జరిగే మ్యాచ్ లు అప్రధాన్యమైనవి అయిపోయాయి. అయితే గ్రూపు విజేతను తేల్చడంలో కివీస్, భారత్ మ్యాచ్ ఉపయోగ పడనుంది. ఇక, రావల్పిండిలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 236 పరుగులు చేసింది. నజ్ముల్ హుస్సేన్ షాంటో (110 బంతుల్లో 77, 9 ఫోర్లు) కెప్టెన్స్ ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు. బౌలర్లలో మైకేల్ బ్రాస్ వెల్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం ఛేదనను 46.5 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగులు చేసి, పూర్తి చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ రచిన్ రవీంద్ర (105 బంతుల్లో 112, 12 ఫోర్లు, 1 సిక్సర్) సూపర్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ విజయంతో గ్రూపు-బిలో న్యూజిలాండ్, భారత్ వరుసగా అగ్రస్థానంలో నిలిచాయి. బ్రేస్ వెల్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన బంగ్లాకు ఓపెనర్లు తంజిద్ హసన్ (24), నజ్ముల్ కు మంచి ఆరంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు 45 పరుగులు జోడించారు. అయితే తర్వాత వచ్చిన బ్యాటర్లు విఫలమయ్యారు. భారత్ తో గత మ్యాచ్ లో సెంచరీ చేసిన తౌహిద్ హృదయ్ కేవలం 7 పరుగులు మాత్రమే చేశాడు. ఇక 71 బంతుల్లో ఫిఫ్టీ చేసిన తర్వాత శాంటో కూడా పెవిలియన్ కు చేరాడు. చివర్లో జాకీర్ అలీ (45), రిషాద్ హుస్సేన్ (26) కాస్త పోరాడటంతో బంగ్లా గౌరవ ప్రదమైన స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో విల్ ఓ రౌర్క్ కు రెండు, కైలీ జెమిసన్, మ్యాట్ హెన్రీకి చెరో వికెట్ దక్కింది. ఛేదనలో కివీస్ ఆరంభంలో ఇబ్బందుల్లో పడింది. విల్ యంగ్ డకౌట్, కేన్ విలియమ్సన్ (5) త్వరగా ఔట్ కావడంతో 15-2తో కష్టాల్లో నిలిచింది. ఈ దశలో బ్యాటింగ్ కు వచ్చిన రచిన్.. సిసలైన ఆటతీరును కనబర్చాడు. ఫస్ట్ ఓపెనర్ డేవన్ కాన్వే (30)తో ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. అతను వెనుదిరిగాక టామ్ లేథమ్ (55) భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. బంగ్లా బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న ఈ జంట ఆడుతూ పాడుతూ స్కోరు బోర్డును పరుగులెత్తించింది. దీంతో నాలుగో వికెట్ కు 129 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదైంది. 95 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన రచిన్.. అరంగేట్రంలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ చేసిన బ్యాటర్ల జాబితాలో చేరాడు. మరోవైపు 71 బంతుల్లో లేథమ్ కూడా ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ వెనుదిరిగినా, గ్లెన్ ఫిలిప్స్ (21 నాటౌట్), బ్రాస్ వెల్ (11 నాటౌట్) జట్టును విజయ తీరాలకు చేర్చారు. దీంతో మెగాటోర్నీలో వరుసగా మూడోసారి భారత్ సెమీస్ కు చేరుకున్నట్లయ్యింది. అలాగే కివీస్ కూడా నాకౌట్ కు చేరుకుంది. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్, నహీద్ రాణా, ముస్తాఫిజుర్ రహ్మాన్, రిషాద్ హుస్సేన్ లకు తలో వికెట్ దక్కింది.

# రచిన్ రవీంద్ర అదిరిపోయే ఇన్నింగ్స్

## రచిన్ ఖాతాలో పలు రికార్డులు నమోదు

గాయం కారణంగా వన్డే సిరీస్‌కు దూరమైన న్యూజిలాండ్ యంగ్ క్రికెట్ రచిన్ రవీంద్ర తాజాగా అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. రీసెంట్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగిపోయాడు. అలా తన కమ్‌బ్యాక్‌ను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నాడు. 237 పరుగుల లక్ష్యాన్నిఛేదించే క్రమంలో 15 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయి కుప్పకూలిన కివీస్‌ను రచిన్ తన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. టామ్ లాథమ్, డెవాన్ కాన్వేతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అలా 95 బంతుల్లో సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 105 బంతులు ఎదుర్కొన్న రచిన్, 12 ఫోర్లు, అలాగే ఓ సిక్సర్‌తో 112 పరుగులను స్కోర్ చేసి పెవిలియన్ బాట పట్టాడు. అయితే తన సూపర్ సెంచరీతో జట్టును గట్టెక్కించడం వల్ల కివీస్ తమ లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి 46.1 ఓవర్లలోనే ఛేదించింది. అందుకుంది. దీంతో తమ సెమీస్ బెర్త్‌ను న్యూజిలాండ్ ఖారారు చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో శతకొట్టిన రవీంద్ర పలు అరుదైన ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఇలా రెండింటిలోనూ అరంగేట్రంలోనే సెంచరీ సాధించిన ఏకైక బ్యాటర్‌గా రచిన్ చరిత్రకెక్కాడు. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే అతడు సెంచరీ కొట్టాడు. ఆ తర్వాత తాజాగా బంగ్లాతో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ తొలి మ్యాచ్‌లోనూ శతకంతో చెలరేగిపోయాడు. వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకు 19 మంది మాత్రమే తమ అరంగేట్ర మ్యాచ్‌లో సెంచరీ సాధించారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో 15 మంది ప్లేయర్లు తమ ఫస్ట్ మ్యాచ్‌లోనే 100 పరుగులు తమ ఖాతాలో వేసుకున్నారు. అయితే ఈ రెండు ఈవెంట్ల అరంగేట్ర మ్యాచ్‌ల్లో సెంచరీ స్కోర్ చేసిన తొలి ప్లేయర్‌గా రచిన్ రికార్డుకెక్కడం విశేషం. ఇదిలా ఉండగా, రచిన్ తన కెరీర్‌లో నాలుగు వన్డే సెంచరీలు సాధించగా, అవన్నీ ఐసీసీ వేదికలపైనే నమోదు కావడం మరో విశేషం. ఈ క్రమంలో ఐసీసీ వన్డే ఈవెంట్లలో అత్యధిక సెంచరీలు సాధించిన కివీస్ బ్యాటర్‌గానూ రచిన్ మరో అరుదైన ఘనతను సాధించాడు. అయితే ఇప్పటివరకు ఆ రికార్డు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్(3) పేరిట ఉండేది.





# యూపీని గెలిపించిన ఎకిల్ స్టోన్

## సూపర్ ఓవర్లో థ్రిల్లింగ్ విక్టరీ

డబ్ల్యూపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేజేతులా ఓడిపోయింది. టెయిలెండర్లను కట్టడి చేయలేక పరాజయం పాలైంది. ఆ తర్వాత నిర్వహించిన సూపర్ ఓవర్లో 9 రన్స్ కొట్టలేక తన బలహీనతను ప్రదర్శించింది. సోమవారం బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో సూపర్ ఓవర్లో యూపీ విజయం సాధించింది. సూపర్ ఓవర్లో తొమ్మిది పరుగుల టార్గెను నిర్దేశించగా.. 6 బంతులు ఆడిన ఆర్సీబీ కేవలం 4 పరుగులే చేసింది. . ఈ విజయంతో యూపీ పట్టికలో 3వ స్థానానికి వెళ్లింది. అంతకుముందు టాస్ ఓడిన బ్యాటింగ్ కు దిగిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ విధ్వంసక ఫిఫ్టీ (56 బంతుల్లో 90 నాటౌట్, 9 ఫోర్లు, 3 సిక్సర్లు)తో సత్తా చాటింది. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన యూపీ సరిగ్గా 180 పరుగులకు ఆలౌటైంది. సోఫీ ఎకిల్ స్టోన్ (19 బంతుల్లో 33, 1 ఫోర్, 4 సిక్సర్లు) అద్భుతమైన పోరాటంతో మ్యాచ్ టై అయింది. దీంతో మ్యాచ్ సూపర్ వైపు వైపు దారి తీసింది. సూపర్ ఓవర్లో యూపీ తొలుత 8 పరుగులు చేయగా.. ఆర్సీబీ దాన్ని ఛేదించడంలో విఫలమైంది. ఆర్సీబీ బౌలర్లలో స్నేహ్ రాణా మూడు వికెట్లతో సత్తా చాటింది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ఆర్సీబీకి శుభారంభం దక్కలేదు. కెప్టెన్ స్మృతి మంధన (6) మరోసారి విఫలమైంది.

ఈ దశలో మరో ఓపెనర్ డానీ వ్యాట్ హెూడ్జ (57)తో కలిసి స్కోరును పెర్రీ ముందుకు నడిపించింది. గత మ్యాచ్ లో ఉన్న ఫామ్ ను కొనసాగిస్తూ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించింది. వీరిద్దరూ యూపీ బౌలర్లను చితక్కొట్టారు. దీంతో 65 బంతుల్లోనే 94 పరుగులు జోడించారు. ఈ క్రమంలో చెరో 36 బంతుల్లో పెర్రీ, వ్యాట్ ఫిఫ్టీలను పూర్తి చేసుకున్నారు. అయితే కాసేపటికే వ్యాట్ ఔటవగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఒంటరి పోరాటం చేసిన పెర్రీ జట్టుకు భారీ స్కోరు అందించింది. బౌలర్లలో చినెల్ హెన్రీ, కెప్టెన్ దీప్తి శర్మ, తాహ్లియా మెక్ గ్రాత్ కు తలో వికెట్ దక్కింది. ఛేదనను ఓ మోస్తారుగా యూపీ ఆరంభించింది బ్యాటర్లు ఎవరూ తమకు దక్కిన శుభారంభాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. కిరణ్ నవగిరే (24), దీప్తి (25), శ్వేతా షరవాత్ (31) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. దీంతో ఓ దశలో 134-8తో యూపీకి ఓటమి తప్పదనిపించింది. ఈ దశలో ఎకిల్ స్టోన్ విజృంభించింది. చివరి రెండు ఓవర్లలో 29 పరుగులు కావాల్సి ఉండగా, 19 వ ఓవర్లో 11 రన్స్ రాగా, 20వ ఓవర్లో రెండు సిక్స్ లు, ఒక ఫోర్ కొట్టిన ఎకిల్ స్టోన్ ఆర్సీబీని బెంబేలెత్తించింది. అయితే చివరి బంతికి ఒక్క పరుగు అవసరమైన దశలో ఎకిల్ స్టోన్ రనౌట్ అయింది.

### ఆస్ట్రేలియా - సౌతాఫ్రికా మ్యాచ్ రద్దు

పాకిస్థాన్‌లోని రావల్పిండి వేదికగా బుధవారం జరగాల్సిన ఆస్ట్రేలియా - సౌతాఫ్రికా మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో మ్యాచ్‌ను వీక్షించేందుకు వర్షంలో వెయిట్ చేసిన ఫ్యాన్స్‌కు నిరాశే మిగిలింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగానే టాస్ పడకుండా ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. అయితే ఈ కారణంగా ఇరు జట్లకు చెరో పాయింట్‌ను ఇచ్చారు. ఇక మొదట్లో వర్షం తగ్గుముఖం పట్టేలా కనిపించడం వల్ల 20 ఓవర్ల చొప్పున ఆడించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆఖరికి ఈ మ్యాచ్‌ను పూర్తిగానే రద్దు చేశారు.



# 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ విడుదల.. పొట్టచెక్కలు అయ్యేలా నవ్వించడానికి 'మ్యాడ్' గ్యాంగ్ వచ్చేసింది!

## 'మ్యాడ్'కి రెట్టింపు వినోదాన్ని పంచనున్నట్లు టీజర్ తో హామీ ఇచ్చిన 'మ్యాడ్ స్క్వేర్'!



బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటలు ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా 'మ్యాడ్ స్క్వేర్' నుంచి టీజర్ విడుదలైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ ఈరోజు విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్ తో స్పష్టమైంది. మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్ లో వారి అల్లరి, పంచ్ డైలాగ్ లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి 'మ్యాడ్ స్క్వేర్' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. మ్యాడ్ స్క్వేర్ ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని, ఎక్కువ మ్యాడ్ నెస్ ను మ్యాడ్ స్క్వేర్ లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

# L2E ఎంపురాన్' నుంచి గేమ్ ఆఫ్ థ్రోన్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్ పాత్రను రివీల్ చేసిన చిత్రయూనిట్



మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల బ్లాక్‌బస్టర్ కాంబో 'L2E ఎంపురాన్' అంటూ మార్చి 27న రాబోతోంది. 2019లో ఈ ఇద్దరూ కలిసి చేసిన లూసిఫెర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఆ లూసిఫర్‌కు సీక్వెల్ అయిన 'L2E ఎంపురాన్' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ అంచనాలు పెంచేస్తున్నారు.ఈ క్రమంలో ప్రముఖ హాలీవుడ్ నటుడు జెరోమ్ ఫ్లిన్ ఈ చిత్రంలో బోరిస్ ఆలివర్ అనే కీలక పాత్రను పోషించినట్లు మేకర్స్ వెల్లడించారు. ఐకానిక్ వెబ్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్‌లో బ్రోన్ పాత్రను పోషించిన జెరోమ్ ఫ్లిన్ ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. జాన్ విక్ చాప్టర్ 3, సోల్జర్ సోల్జర్, బ్లాక్ మిర్రర్ వంటి అనేక ప్రాజెక్టుల్లో జెరోమ్ ఫ్లిన్ 'L2E ఎంపురాన్' చిత్రంలో ఓ కీలక పాత్రను పోషించారు. ఈ మేరకు జెరోమ్ ఫ్లిన్ మాట్లాడుతూ..'నేను ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చానో నాకు పూర్తిగా గుర్తులేదు. కానీ నేను యూకే,యూఎస్‌లో గడిపిన దానికంటే పూర్తిగా భిన్నమైన అనుభవాన్ని పొందాను. మాలీవుడ్ కల్చర్‌లో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. మాలీవుడ్ సంస్కృతిలో భాగం కావడం, ఇక్కడి రుచుల్ని ఆస్వాధించడం నిజంగా ప్రత్యేకమైంది. నాకు ఇండియాతో ఎంతో అనుబంధం ఉంది. నా యంగ్ ఏజ్‌లో నేను ఎక్కువగా ఇక్కడి ఆధ్యాత్మిక ప్రదేశాల్ని తిరిగాను. ఇండియాలో గడిపిన తరువాత నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఈ సినిమాలో నటించడంతో మళ్లీ నేను నా ఇంటికి వచ్చినట్టు అనిపించింది' అని అన్నారు. ఈ చిత్రంలో తన పాత్ర గురించి చెప్పకుండా, ఖురేషి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన పాత్ర అని, ప్రేక్షకులు అతని పాత్రను ఇష్టపడతారని ఆశిస్తున్నట్లు జెరోమ్ ఫ్లిన్ పేర్కొన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన L2E ఎంపురాన్ లో మోహన్ లాల్ , పృథ్వీరాజ్ సుకుమారన్, ఇంద్రజిత్ సుకుమారన్, టోవినో థామస్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయి కుమార్, బైజు సంతోష్ వంటి ప్రముఖులు నటించారు.

సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్ కలిసి లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. దీపక్ దేవ్ సంగీత దర్శకుడిగా పనిచేశారు. GKM తమిళ్ కుమరన్ లైకా ప్రొడక్షన్స్ హెడ్‌గా పని చేశారు. 'L2E ఎంపురాన్' మార్చి 27, 2025న మలయాళం, తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.

# మా నాన్నగారిలా నేనూ తెలుగు సినిమా చేయడం సంతోషంగా ఉంది - 'నేనెక్కడున్నా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మిమో చక్రవర్తి

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సాషా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ



దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గంగాధర్, గోపీనాథ్ రెడ్డితో పాటు టాలీవుడ్ నుంచి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వీవీ వినాయక్, బ్రహ్మాజీ, ప్రేమ్ రక్షిత్ వీడియో బైట్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సివిల్ సర్వెంట్ గోపీనాథ్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ.. "నేనెక్కడున్నా' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. దర్శకుడు మాధవ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇది చిన్న సినిమా కదా, మన సపోర్ట్ ఇస్తే బాగుంటుందని వచ్చాను. ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసింది ఇది చిన్న సినిమా కాదని. ఇది చిన్న అనబడే పెద్ద సినిమా. అందుకుగానూ, దర్శకుడు మాధవ్‌ని, ఆయనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను. నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎంతగా కష్టపడి ఉంటారో అని అనిపిస్తుంది. పత్రికా రంగంలో ఉన్న వ్యక్తికి ఎలాంటి సమస్యలు వస్తాయి? ఆ సమస్యలను వారు ఎదుర్కోవడం అవసరమా? అనే ప్రశ్నకు జవాబు ఈ సినిమా. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికా రంగం. అలాంటి రంగంలోని వ్యక్తికి సమస్య వస్తే? అనే దానికి జవాబు చూపిస్తూ... మరోవైపు స్త్రీ శక్తికి మనం వకాశం ఇస్తే, ఎలా ఆకాశం అంత ఎత్తు ఎదుగుతుందో? అనే విషయాన్ని కూడా మాధవ్ ఇందులో చూపించారని తెలిసింది. అందుకు మాధవ్‌ని అభినందనలు తెలుపుతున్నాను. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా హీరోయిన్ అద్భుతంగా నటించిందని ట్రైలర్ చూస్తే అర్థమైంది. అంతా ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారని తెలుస్తుంది. వారి కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ సినిమా అందరికీ లాభసాటిగా ఉండాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ తర్వాత మరోసారి ఇలాంటి వేడుక నిర్వహించాలని, మాధవ్ మరిన్ని గొప్ప చిత్రాలను చేయాలని ఆకాంక్షిస్తున్నాన"ని తెలిపారు.

తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ... "ఇందులో నటించిన సషా భారతదేశం మొత్తానికి తెలుసు. 4జీ యాడ్‌తో ఆమె అందరికీ పరిచయమైంది. ఆ యాడ్‌తో మారుమూల పల్లెటూళ్లలో కూడా ఆమె మంచి పాపులరిటీని సొంతం చేసుకున్న సషా ఇందులో హీరోయిన్‌గా నటించింది. ఆడపిల్ల పుట్టిందంటే చాలు ఒకప్పుడు చంపేసేవారు. ఆడపిల్ల సబల కాదు అబల అనుకునేవారు. కానీ పెంపకం చక్కగా ఉంటే, ఆడపిల్ల ఏ స్థాయికైనా వెళుతుందనే నేపథ్యంలో ఈ కథని సిద్ధం చేశారని తెలిసింది. ట్రైలర్ కూడా చాలా బాగుంది. హీరో మిమో చక్రవర్తి కూడా వాళ్ల నాన్న మిథున్ చక్రవర్తిలా తెలుగులోనే మొదటి సినిమా చేస్తున్నారు. ఆయనలానే ఈయన కూడా సక్సెస్ అవ్వాలని, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. టెక్నికల్‌గా ఈ సినిమా చాలా బాగుంది. అసలు ఆర్టిస్ట్‌ల పేర్లు చేస్తుంటే భయమేస్తుంది. అలాంటి నటీనటులు ఇందులో ఉన్నారు. అంత పెద్ద స్టార్ నటీనటులను మాధవ్ ఎలా డీల్ చేశాడు? అనేదే నాకు ఆశ్చర్యంగా ఉంది. ఈ సినిమా మంచి సక్సెస్ సాధించి, గోపీనాథ్ రెడ్డి చెప్పినట్లుగా సక్సెస్ మీట్‌కు కూడా మమ్మల్ని పిలవాలని కోరుకుంటున్నాన"ని అన్నారు.

బీజేపీ మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ... "మహిళా సాధికారత అని అంటుంటాం. అది ఈ సినిమాలో చాలా చక్కగా చూపించారనేది టీజర్, ట్రైలర్ చూస్తుంటే తెలుస్తుంది. మహిళా ప్రధాన నేపథ్యం ఇటువంటి సినిమా చేసిన టీమ్‌కి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక మహిళ తలచుకుంటే ఏదైనా సాధించగలదు అనేది ఇందులో చూపించారు. ఇలాంటి మెసేజ్ ఓరియంటెడ్ మూవీస్‌తో సమాజంలో మార్పు వస్తుందని భావిస్తున్నాను. జర్నలిజంపై ఈ సినిమా ఉన్నట్లుగా నాకు అనిపిస్తుంది. జర్నలిస్ట్‌లందరూ నిజాన్ని నిలబెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, రానున్న వికసిత్ భారత్‌లో మొత్తం మహిళలే ఉండబోతున్నారని చాలా గర్వంగా చెప్పగలను. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుతూ టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన"ని అన్నారు.

నటి లావణ్య మాట్లాడుతూ... "ఈ వేడుకకు నన్ను పిలిచినందుకు థ్యాంక్యూ. 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో' సినిమా చేసేటప్పుడు మా దర్శకుడు మాధవ్ గారి గురించే చెబుతూ ఉండేవారు. ట్రైలర్ చాలా బాగుంది. భారీ తారాగణం ఇందులో ఉంది. కచ్చితంగా సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" అని తెలిపారు.

'అన్నపూర్ణ ఫొటో స్టూడియో' దర్శకుడు చందు మాట్లాడుతూ... "ఈ సినిమా కోసం మాధవ్ గారు ఎంతగా స్ట్రగుల్ చేశారో నేను దగ్గరుండి చూశాను. నేను దర్శకుడి మారడానికి, ఈ స్టేజ్ పై ఇలా ఉండటానికి ఆయనే కారణం. ఆయన పెట్టిన భిక్ష ఇది. ఒక స్టేజ్‌లో ఈ సినిమా ఆగిపోయింది. కరోనాకి ముందు ఓ నిర్మాత వల్ల ఈ సినిమా ఆగిపోయింది. ఆ టైమ్‌లో కెబిఆర్ గారు సపోర్ట్ చేసి ఈ సినిమాను ఇంత వరకు తీసుకువచ్చారు. మాధవ్ గారు ఎంత స్ట్రెస్‌లో ఉన్నా, అది సెట్‌లో చూపించరు. అంత గొప్ప దర్శకుడాయన. ఈ సినిమా అందరికీ మంచి సక్సెస్‌ని ఇవ్వాలని కోరుకుంటున్నాన"ని అన్నారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వై గంగాధర్ మాట్లాడుతూ... "చాలా స్ట్రగుల్స్ తర్వాత, చాలా ఏళ్ల తర్వాత ఈ సినిమా ఫిబ్రవరి 28న విడుదలకు వస్తుంది. ఈ సినిమాలో నేను కూడా చిన్న పాత్ర చేశాను. ఒక మంచి ఇతివృత్తంతో వస్తున్న ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తూ.. ఈ సినిమాకు పనిచేసిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన"ని అన్నారు.

రైటర్ – డైరెక్టర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ... "దర్శకుడు మాధవ్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. 10 ఏళ్ల క్రితమే మేము కలిసి పనిచేయాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల కుదరలేదు. ఈ సినిమాకు దాదాపు 4 సంవత్సరాల జర్నీ ఉందంటే, ఈ సినిమాకు అన్నీ తానై అయి ఉంటాడు. ఈ రోజుల్లో సినిమా చేయడం ఈజీనే కానీ, రిలీజ్ వరకు తీసుకురావడమనేది టఫ్ జాబ్. ప్రస్తుతం ప్రేక్షకులకు ఏం నచ్చితే అదే బ్రహ్మ పదార్థం. వెయ్యి కోట్లు పెట్టి తీసినా, కోటి రూపాయలు పెట్టి తీసినా ప్రేక్షకులకు నచ్చితేనే అది పెద్ద హిట్టు. జర్నలిస్ట్‌లపై ఈ సినిమా ఉందనేది ట్రైలర్ చూస్తుంటే తెలుస్తుంది. న్యూస్ ఛానళ్లలో బ్రేకింగ్ న్యూస్‌లు అంటూ, ఒక రకపు సౌండ్‌తో ఎన్నో వస్తుంటాయి. ఆ న్యూస్‌ల వెనుక ఎంతో మంది జర్నలిస్ట్‌లు తమ ప్రాణాలను లెక్కచేయకుండా వర్క్ చేస్తుంటారు. డబ్బులకి ఆశపడకుండా, బెదిరింపులకు భయపడకుండా ఎంతో కష్టపడే జర్నలిస్ట్‌లు ఉంటారు. వారందరి కథని ఒక రిఫలెక్షన్ ఈ సినిమా అవుతుందని నేను బలంగా నమ్ముతున్నాను. కొంతమంది జర్నలిస్ట్‌లను నేను చూస్తూ ఉంటా.. చాలా నార్మల్ లైఫ్ లీడ్ చేస్తుంటారు. వారికి సోషల్ కమిట్మెంట్ ఉండబట్టే అలా ఉండగలుగుతున్నారు. జర్నలిజంపై వస్తున్న సినిమాలను అందరం ఎంకరేజ్ చేయాలి. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన"ని అన్నారు.

నటి మిహిరా మాట్లాడుతూ... "అన్నపూర్ణ ఫొటో స్టూడియో' సినిమాలో నటించాను. అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేశాను. ఈ సినిమాలో ఒక మినీంగ్ ఫుల్ పాత్ర చేశాను. మిథున్ చక్రవర్తి గారి అబ్బాయి సినిమాలో నటించినందుకు హ్యాపీ. సషా చాలా మంచి పాత్రలో నటించింది. అద్భుతంగా నటించింది. ముందు ముందు ఆమెకు మంచి పాత్రలు రావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ మాధవ్ గారు చాలా టాలెంటెడ్ పర్సన్. చాలా ప్యాషన్ ఉన్న వ్యక్తి. మహిళా సాధికారితపై ఇటువంటి సినిమా చేసిన ఆయనకు ధన్యవాదాలు. ఇందులో నాకో మంచి పాత్రని ఇచ్చినందుకు థ్యాంక్యూ. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాన"ని తెలిపారు.

హీరోయిన్ సాషా చెత్రి మాట్లాడుతూ... "అందరూ సమయం కేటాయించి ఈ వేడుకకు వచ్చినందుకు థ్యాంక్యూ. డైరెక్టర్ మాధవ్ గారికి ధన్యవాదాలు. చాలా గొప్ప సినిమా ఇది. మహిళలపై ఇలాంటి సినిమా, నేను ప్రధాన పాత్రలో నటించడం అంతా డ్రీమ్‌లా ఉంది. చిత్రీకరణ సమయంలో చాలా ఇబ్బందులు ఫేస్ చేశాం. నేను ఈ దేశానికి చెందిన బిడ్డను, అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

హీరో మిమో చక్రవర్తి మాట్లాడుతూ... "ఈ ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుంది. ఫిబ్రవరి 28న విడుదలకాబోతున్న ఈ సినిమా కోసం ఎంతో ఎగ్జయిటెడ్‌గా ఎదురు చూస్తున్నాను. అందరూ చాలా గొప్పగా నటించారు. ఈ సినిమాకు మెయిన్ హీరో మాధవ్ గారు. మా నాన్నగారిలా నేను కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీలో భాగమవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. ఫిబ్రవరి 28న వస్తున్న ఈ సినిమాను అందరూ థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నాన"ని అన్నారు.

చిత్ర దర్శకుడు మాధవ్ కోదాడ మాట్లాడుతూ... "మా తల్లిదండ్రులు జన్మ ఇస్తే, నాకు దర్శకుడిగా పునర్జన్మ ఇచ్చింది కేబీఆర్. మహిళా సాధికారత నేపథ్యంలో ఈ సినిమా తీశాం. నాకు తెలిసిన స్ట్రాంగ్ మహిళ మా అమ్మ. ఆడవాళ్లకు స్వేచ్ఛ ఇస్తే ఆకాశమే హద్దు అనేరీతిలో తమ ప్రతిభ చూపిస్తారు. వాళ్ల గొప్పదనం చాటి చెప్పేలా జర్నలిజం నేపథ్యంలో సినిమా చేశాం. మిమో త్వైకాండోలో బ్లాక్ బెల్ట్ ఉంది. యాక్షన్ సీన్స్ ఇరగదీశారు. సాషా కూడా బాగా చేశారు. తనికెళ్ళ భరణి గారు చిన్న చిన్న ఎక్స్‌ప్రెషన్‌తో కంటతడి పెట్టించారు. మ్యూజిక్ డైరెక్టర్ రాజేష్ గారు తన నేపథ్య సంగీతంతో సినిమాను నెక్స్ట్ లెవల్ కు తీసుకు వెళ్లారు. ట్యాలెంటెడ్ టెక్నీషియన్లు పని చేశారు. అందరూ సినిమాను చూసి మమ్మల్ని సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పారు.

మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, షాయాజీ షిండే, అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, పోసాని కృష్ణమురళి, సీవీఎల్ నరసింహారావు, రవి కాలే, భాను చందర్, రమణ చల్కపల్లి, మిలింద్ గునాజి, మిహిర, ఉత్తర, అర్చన గౌతం తదితరులు నటించిన ఈ సినిమాకు డాన్స్: ప్రేమ్ రక్షిత్ , లిరిక్స్ : సుద్దాల అశోక్ తేజ, సంగీతం : శేఖర్ చంద్ర , ఫోటోగ్రఫీ : జయపాల్ నిమ్మల, ఎడిటింగ్: ఫిల్మీ గ్యాంగ్ స్టర్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్: రాజేష్ S.S ,

సమర్పణ: కె.బి.ఆర్, నిర్మాత: మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి, స్టోరీ – స్క్రీన్ ప్లే – డైలాగ్స్ – డైరెక్షన్: మాధవ్ కోదాడ.

# తెలుగు తెరకు పరిచయం అవుతున్న టాలెంటెడ్ హీరోయిన్ భైరవి




టాలీవుడ్ స్క్రీన్ కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి # Bhairavi తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీలో హీరోయిన్‌గా భైరవి (#Bhairavi ) నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ అయినప్పటికీ తన ప్రతిభతో ఎంతో పరిణితితో నటించింది. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు. శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటీనటులు రఘుబాబు, పృథ్వి, ప్రభావతి తదితరులు నటించారు.ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ... "ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొంది స్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్ గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్ గా ఉండబోతోంది. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని ఖచ్చితంగా చెప్పగలము. ప్రస్తుతం మా మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుం టున్నది. త్వరలోనే సినిమా టైటిల్, విడుదల తేదీ ప్రకటిస్తాం." అని అన్నారు.

# ఏపి డిప్యూటీ సి.ఎమ్ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా 'మహా భక్తి' ఛానల్ లోగో ఆవిష్కరణ

హిందూధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి హిందువూ ఈ ధర్మాన్ని ఆచరించేలా చేసేందుకు తెలుగు నుంచి మరో భక్తి ఛానల్ ఆవిర్భవిస్తోంది. మహా టివి న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో 'మహా భక్తి'టివి రాబోతోంది. ఈ బుధవారం రోజున ప్రారంభం కాబోతోన్న ఈ మహాభక్తి ఛానల్ లోగోను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మహా న్యూస్ ఎమ్.డి వంశీ కృష్ణ మాట్లాడుతూ..

'ఆ భగవంతుడు ఆదేశించారు. ఈ మహా వంశీ పాటిస్తున్నారు. మహా కుంభమేళా ఆఖరి రోజున, మహా శివరాత్రి పర్వదినాన, మహాశివ జాగరణ సమయంలో, మహా రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తూ, మహాలింగోద్భవ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, మహా శివపార్వతుల కళ్యాణంతో పాటు 'మహా భక్తి' లోగో ఆవిష్కరణ కార్యక్రమానికి, శుభ ప్రారంభానికి విచ్చేసినటువంటి సనాతన ధర్మ పరిరక్షకుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు రావడం .. మహా గ్రూప్ చేసుకున్నటువంటి ఎన్నో జన్మల పుణ్యఫలం. మహా గ్రూప్ నుంచి మహా న్యూస్, మహా మ్యాక్స్ అనే రెండు ఛానల్స్ కొనసాగుతున్నాయి. ఇప్పుడు మహా భక్తి పేరుతో మూడో ఛానల్ ఆవిష్కరణ జరుగుతోంది. ఈ మహాభక్తి ఛానల్ ని సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తూ.. అందరూ బావుండాలి అందులో నేనుండాలి అనే లక్ష్యంతో నడుస్తూ నడిపిస్తున్నటువంటి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, ఆలోచనలను ఈ మహాభక్తి ఛానల్ ఎల్లవేళలా ముందుకు తీసుకువెళతామని తెలియజేస్తున్నాం..' అన్నారు.



లోగో ఆవిష్కర్త పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "మహాభక్తి ఛానల్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించిన వంశీ గారికి నా హృదయపూర్వక నమస్కారాలు. ఇక్కడికి రావడానికి నేను సరైన వ్యక్తిని కాదని నా భావన. మఠాధిపతుల్లాగా నేను మాట్లాడలేను. హైందవ ధర్మాన్ని పాటించే సగటు వ్యక్తిగా, హైందవ ధర్మాన్ని దిగజార్చి మాట్లాడుతున్న దాన్ని వ్యతిరేకించే వాయిస్ ఉండాలని కోరుకుంటాం. ప్రసార మాధ్యమాల్లో హైందర ధర్మాన్ని కించపరిచే లాగా, రకరకాల వ్యాఖ్యలు ఉన్నప్పుడు దాన్ని నిలబెట్టి, ధర్మం పక్షాన మాట్లాడే ప్రసార మాధ్యమాలు తక్కువ. కేవలం వ్యాపారం కోసం కాకుండా హైందవ ధర్మం కోసం గళం విప్పాలి అని మహాభక్తి ఛానల్ ప్రారంభించిన వంశీ గారికి ధన్యవాదాలు చెబుతున్నా. మన చరిత్ర స్కూల్స్ లో నేర్చుకున్నాం కానీ.. మన ధర్మం గురించి ఎవరూ చెప్పలేదు. ఎంత సేపు అక్కడ ఓడిపోయాం. మొఘల్స్ వచ్చి కొట్టారు. బ్రిటీష్ వాళ్లు కొట్టారు అని తప్ప మన చరిత్ర గొప్పతనాన్ని సనాతన ధర్మాన్ని పాటించిన పాలకులు ఎంత గొప్పగా చేశారో.. అన్ని మతాలను ఎలా ఆదించారో కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. నేను మధుర మీనాక్షి టెంపుల్ కు వెళితే.. విదేశీ రాజులు వచ్చినప్పుడు మీనాక్షమ్మ మూలవిగ్రహాన్ని ఎలా కాపాడుకున్నారు.. అని అడిగితే.. ఒక శివలింగాన్ని చూపించారట. సెక్యులరిజం పేరుతో అన్ని మతాలూ సమానం చెప్పిన హిందూధర్మాన్ని అందరూ హేళన చేస్తున్నప్పుడు నాకు ఇబ్బంది అనిపించింది. నేనేమీ మూర్ఖంగా పట్టుపట్టే హిందువును కాదు. దీనివల్ల ఓట్లు వస్తాయా పోతాయా అనేది తెలియదు. కానీ అన్ని మతాలు బావుండాలని చెప్పిన నా ధర్మంపై పదే పదే దాడి చేస్తున్నప్పుడు.. ఏ దేవుడైతే ఉనికిని చ్చాడో, ఏ పరమాత్మ అయితే ఈ స్థానం ఇచ్చాడో.. ఆయన్ని కాపాడుకోలేనప్పుడు ఎన్ని పదవులు వచ్చినా నిష్ప్రయోజనం. ఇతర మతాలపై దాడి జరిగినప్పుడు అందరూ వెనకేసుకు వస్తారు. కానీ హిందూ ధర్మంపై దాడి జరిగినప్పుడు ఎవరూ మాట్లాడరు.. ఎందుకంటే ఓట్లు పోతాయంటారు. దీనిమీద లోతుగా డిబేట్ జరగాలి. చరిత్ర గురించి మాట్లాడాలి. ఊర్మిళ థాపర్ లాంటి వాళ్లు మన చరిత్ర ఇతిహాసాలను చంపేశారు. రామాయణం, భారతం మన చరిత్ర. ప్రతిదానికీ రుజువులు ఉన్నాయి. కురుక్షేత్ర యుద్ధం గురించి ఆస్ట్రాలజికల్ గా ప్రూవ్ చేయడం చదివి ఆశ్చర్యపోయాను. అన్నిటికీ సాక్ష్యాధారాలున్నాయి. రాముడు ఏ టైమ్ లో పుట్టాడు అనేది సైంటిఫిక్ డేటాతో సహా ఉంది. ఇలాంటి వాటిని వెటకారాలు చేసేవాళ్లు, కించపరిచేవాళ్లను చూస్తే ఇబ్బంది అనిపిస్తుంది. నాకు ఓట్లు రాకపోయినా పర్వాలేదు. కానీ నా ధర్మాన్ని కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. హిందూ ధర్మాన్ని తిట్టేది ఎక్కువగా హిందూ ధర్మం మీద గౌరవం లేని హిందువులే. హైందవ సమాజాన్ని పరిరక్షించే దిశలో ఈ ఛానల్ ఉండాలని కోరుకుంటున్నా. మొండిగా, మూర్ఖంగా డిబేట్స్ ఉండాలని కోరుకోవడం లేదు. మూర్ఖ భక్తి కూడా మంచిది కాదు. హేతు బద్ధత లేని భక్తి కూడా మంచిది కాదు. హైందవ ధర్మం నిత్యనూతనంగా ఆవిష్కరింపచేసుకునే ధర్మం సనాతన ధర్మం. ఇదంతా రాబోయే తరాలకు చరిత్ర రూపంలో చెప్పాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ఈ ఛానల్ కృషి చేయాలని కోరుకుంటున్నాను. బ్రిటీష్ మెకాలే దగ్గర నుంచి ఊర్మిళ థాపర్ లాంటి వాళ్లు మనల్ని కండీషన్ చేస్తూ వచ్చారు. చరిత్రకారులు ఎన్నో వక్రీకరణలు చేశారు. మనకూ ఉత్తర భారతానికి సంబంధం లేదు అని పిచ్చి ఐడియాలజీ లాంటి అన్నిటినీ కౌంటర్ చేయాల్సిన అవసరం ఉంది. బలమైన సాక్ష్యాధారాలతో నిరూపించాలి. అలాంటి వారికి అవకాశాలు ఇవ్వాలి. వంశీ గారి నాయకత్వంలో ఈ భక్తి ఛానల్ కూడా విజయవంతం కావాలని.. తెలుగు ప్రజలంతా ఈ ఛానల్ ను ఆదరించాలని కోరుకుంటున్నాను.. " అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756